Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 257 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం12-10-2025 పేజీలు : 12 వెల : 2/-

## తెలంగాణలో మరో సర్వే

### అందరు భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు

హైదరాబాద్ రాష్ట్రంలో మరో సర్వే ప్రారంభం అయింది.తెలంగాణ రైజింగ్ విజన్-2047 పేరుమీద సిటిజన్ సర్వే చేపట్టింది. ఈ సర్వే అక్టోబర్ 10 శుక్రవారం ప్రారంభం కాగా అక్టోబర్ 25వ తేదీ వరకు జరగనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు, రాష్ట్రాలు 2047 నాటికి లక్ష్యాలను నిర్దేశించుకోగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో ప్రజల అభిప్రాయాలు, సూచనలను ఈ సర్వే ఆధారంగా ఆన్ లైన్ లో

TELANGANA RISING 2047

Take Citizen Survey Now

మిగతా 2లో

## కొండా Vs పొంగులేటి.. టెండర్ వార్



### ఢిల్లీకి చేరిన పంచాయితీ

హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టైం బాగా లేనట్టు కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ అంశంపై న్యాయపరమైన చిక్కులు చుట్టుముట్టాయి. వీటితోనే ఉక్కిరిబిక్కిరి అవుతున్న టైంలో మంత్రుల పంచాయితీ కొత్త తలనొప్పిగా మారుతోంది. ఇప్పటికే పలువురు మంత్రుల మధ్య ఉన్న విభేదాలతో సతమతమవుతున్న క్రమంలో కొందరు నేరుగా మీడియా ముందే రచ్చ రచ్చ చేస్తున్నారు. దాన్ని పరిష్కరించి హమ్మయ్య అనుకునే లోపు మరో ఇద్దరు పంచాయితీ పెట్టారు.


**మేడారం పనుల పంచాయితీ**

రేవంత్ టీంలో ఈసారి కొండా సురేఖ తన సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ఫిర్యాదు

మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీజేపీ సైలెంట్ ప్లాన్.?

### బీజేపీ మద్దతిస్తున్నది ఎవరికీ.?



హైదరాబాద్ తెలంగాణలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న పోలింగ్ జరుగుతుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కసరత్తు మొదలు పెట్టాయి. బీఆర్ఎస్ అందరికన్నా ముందే అభ్యర్థిని ఖరారు చేసింది. సిట్టింగ్ స్థానం కావడంతో మాగంటి గోపీనాథ్ భార్యను అభ్యర్థిగా బరిలో దింపుతోంది. ఇక కాంగ్రెస్ కాస్త ఆలస్యంగా బీసీ అభ్యర్థిని రంగంలోకి దించింది. బీజేపీ మాత్రం ఇప్పటికీ అభ్యర్థిని ఖరారు చేయలేదు. బలమైన ఓటు బ్యాంక్ ఉన్నప్పటికీ, పోటీకి సరైన అభ్యర్థి ఎంపికలో, ప్రచారంలో చురుకుదనం చూపకపోవడం వెనుక అనుమానాలు పెరుగుతున్నాయి.

**గ్రౌండ్ వర్క్ లేకుండా ముందుకు..**

ఉపఎన్నికపై స్పష్టత ఉండడంతో ప్రధాన పక్షాలు ప్రచార రంగంలోకి దిగాయి. కానీ, బీజేపీ మాత్రం అభ్యర్థి ఖరారు చేయకుండా సైలెంట్‌గా ఉంది. నామినేషన్లు మొదలయ్యే సమయంలో కూడా ముమ్మర కసరత్తు చేయకపోవడం, ఆ పార్టీ మద్దతుదారులకు అసహనం కలిగిస్తోంది. ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్‌కు చెందిన బొంతు రామ్మోహన్‌ను ఆహ్వానించే ప్రతిపాదన చేయడం, బీజేపీ తీరుపై మరిన్ని ప్రశ్నలను రేపుతోంది.

**బీఆర్ఎస్‌ను బలహీనపర్చేందుకే.?**

పార్టీ అంతర్గత చర్చల ప్రకారం, బీజేపీ వ్యూహం ప్రత్యక్ష పోరాటం కాకుండా ప్రత్యర్థిని బలహీనపరచడంపై కేంద్రీకృతమై ఉండవచ్చు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు శాతం తగ్గి, బీజేపీ లాభపడింది. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఘోర పరాజయాన్ని ఎదుర్కుంటే, అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఆ పార్టీపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది. బీజేపీ తక్కువ తీవ్రతతో పోటీ చేసి, బీఆర్ఎస్‌ను రాజకీయంగా కుదేలు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**రహస్య ఒప్పందమా.?**

కాంగ్రెస్ మాత్రం ఈ వ్యవహారాన్ని భిన్నంగా చూస్తోంది. బీజేపీ, టీడీపీ కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నాయని, కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి ఉపఎన్నికను వేదికగా మలుస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తోంది. పోటీలో బీజేపీ సైలెంట్‌గా ఉండటం, కాంగ్రెస్‌కు నష్టంగా మారే గేమ్ ప్లాన్‌గా భావిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ నిశ్చితమైన పోరాటం చేపట్టకపోవడంతో పోటీ కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్యే ఉండే అవకాశం ఉంది. బీఆర్ఎస్ బలహీనపడటం లేదా కాంగ్రెస్‌పై వ్యతిరేక వాతావరణం పెరగడం. ఏది జరిగినా, ఈ వ్యూహం భవిష్యత్తు ఎన్నికల్లో ప్రధాన సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.



## వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులది ముఖ్యపాత్ర

### -ప్రపంచ దేశాలకు ఎగుమతికి వాణిజ్య పంటలను మన వద్ద పండించాలి

న్యూఢిల్లీ భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే వరి, గోధుమ పంటలతోపాటు ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును మరింత పెంచాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఆయన పీఎం ధన్ ధాన్య కృషి యోజన, మిషన్ ఫర్ ఆత్మనిర్భరత కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్య

మిగతా 2లో



## నేను లెఫ్టిస్టు కాదు.. రైటిస్టు కాదు

దేశభక్తి రావాలన్న పవన్ కళ్యాణ్

2లో





## అన్నపర్రు హాస్టల్ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా

అధికారులకు కీలక ఆదేశాలు

2





2

## ఉద్యోగాలు ఇచ్చేవారుగా యువత ఉండాలి

కోయంబత్తూరు ఎఫ్ఎంపీఈ కార్యక్రమంలో కేటీఆర్

## ముఖ్య ఎన్నికల అధికారికి బెదిరింపులు

-మమతా బెనర్జీ క్లిప్పింగ్ కావాలన్న ఈసీ



2లో

## కల్తీ మద్యం నిరోధించేందుకు యాప్

మెడికల్ కాలేజీలపై సీఎం సంచలన ప్రకటన



2లో

## ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన

కొత్తగా ప్రారంభించిన ఆర్చరీ లీగ్ విజయంపై చర్చ



2

# వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులది ముఖ్యపాత్ర

పంటలను మన దేశంలో పండించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చును తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే, తమ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ. 13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని ఆయన తెలిపారు.

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని మోదీ అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనుకబడినవిగా ప్రకటించి వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోందని తెలిపారు. వీటన్నింటినీ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు వేయించలేదని, అలాంటి ప్రాంతాలను తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందని అన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని, పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు.

# నేను లెఫ్టిస్టూ కాదు.. రైటిస్టూ కాదు

విజయవాడ'స్త్రీ శక్తి అసమాన్యం. సూర్యుడిని సైతం మింగేయగలిగేంత అమోఘమైన శక్తి వారి సొంతం. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ధర్మం మహిళలకు అత్యున్నతమైన స్థానం ఇచ్చిందిని' ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తనకు పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుంచి అలవాటు అని, మొదటగా నాకు మా అమ్మ బుచ్చిబాబు రాసిన 'చివరకు మిగిలేది' అనే పుస్తకం ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఆమె సూర్యుడిని కబళించింది అనే పుస్తకం రాసిన లక్ష్మీ ముర్డేశ్వర్ పురి అత్యున్నత పదవులు నిర్వహించి, మరో వైపు పుస్తకాలు రాయడం గొప్ప విషయం అని ప్రశంసించారు. లక్ష్మీ ముర్డేశ్వర్ పురి లాంటి ఎందరో ఉన్నతమైన నారీమణుల ఆలోచన మహిళా సాధికారతకు అద్దంపడుతుందన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో జరిగిన 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన నవల తెలుగు అనువాద రూపం 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని తెలుగులో సీనియర్ జర్నలిస్ట్ ఎ.కృష్ణారావు అనువదించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పుస్తకాలు చదవడం వల్ల మానసిక దృఢత్వం ఏర్పడుతుంది. విశాలమైన, విస్తృతమైన ఆలోచనల్ని పెంపొందిస్తుంది. మానసిక పరిపక్వత మనలో పెరగడానికి సామాజిక అంశాలపై మనదైన అవగాహన పెంచుకోవడానికి పుస్తకాలు చదవాలి. నేను విభిన్నమైన పుస్తకాలను చదువుతాను. ఇప్పుడు కారులో వస్తూ వనవాసి అనే పుస్తకాన్ని మరోసారి చదివాను. 1914, 1920ల కాలంలో కోల్‌కతాలోని పరిస్థితి సామాజిక అంశాలను వనవాసిలో చక్కగా వివరించారు. ఒక్కో పుస్తకంలో ఒక్కో రకమైన అంశం దాగి ఉంటుంది. మన మెదడు చురుకుగా పని చేయడానికి, కొత్తగా ఆలోచించడానికి పుస్తక పఠనం ఉపయోగపడుతుంది. లక్ష్మీ పురి రాసిన పుస్తకంలో స్త్రీని అత్యంత శక్తిమంతమైన మనిషిగా చూపడం ఆమె ఉన్నతికి నిదర్శనం.

**నేను లెఫ్టిస్టూ కాదు.. రైటిస్టూ కాదు**

'నన్ను చాలా మంది లెఫ్ట్ భావాలు వదిలేసిన వ్యక్తిగా పేర్కొంటారు. కానీ నేనెప్పుడూ లెఫ్టిస్టు కాదు, అలాగనీ రైటిస్టూ కాదు, నేను ఎప్పుడూ ఒకేలా ఉంటారు, ఒకేలా ఆలోచిస్తాను. వామపక్షవాదులు రాసిన పుస్తకాలు చదివాను, వారితో పరిచయాలు ఉన్నాయి. అలాగే జాతీయవాద భావాలు ఉన్న పుస్తకాలు సైతం చదువుతాను. భారతీయ సంస్కృతి, మన ధర్మం గురించి తెలుసుకుంటాను. దేశ భక్తి విషయంలో స్పష్టమైన అభిప్రాయం ఉంది. బయటకు వెళ్లినప్పుడు కూడా విభిన్న రకాల పుస్తకాలను వెతికి కొంటా. ఎందుకంటే ప్రతి పుస్తకం విలువైనదే. మనకు పుట్టుకతోనే దేశభక్తి రావాలని కోరుకునే వ్యక్తిని నేను' అన్నారు పవన్ కళ్యాణ్.

**భారత మహిళా శక్తికి ప్రతిరూపం ఈ పుస్తకం**

లక్ష్మీ పురి రాసిన ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకం భారతీయ మహిళల శక్తిని చాటి చెబుతుంది. ఈ పుస్తకంలో మాలతి అనే పాత్రను వర్ణించడం, ఆ పాత్రను బలంగా ముందుకు తీసుకువెళ్లడంలో శ్రీమతి లక్ష్మీ పురి గారి రచనా శక్తి గొప్పగా అనిపిస్తుంది. చదివించేలా ఆమె రచనా శైలి ఉంటుంది. అందరిలో ఉత్సుకతను రేపేలా పుస్తకానికి పేరు పెట్టడం విశేషం. భారత వ్యవస్థ పూర్తిగా మాతృస్వామ్య వ్యవస్థ. స్త్రీని గౌరవించుకోవడంలో, ఆమెను పూజించడాన్ని భారతీయులు గొప్పగా భావిస్తారు. పుస్తకం విషయానికి వస్తే పీకా అనే యువకుడు మాలతి, కమలలను ఏడిపిస్తూ ఉండడం, దానికి బలంగా మాలతి స్పందించడంతో మొదలై.. ఆమె శక్తి మరింత పెంపొందేలా పుస్తక రచనను తీసుకువెళ్లారు. ఇది ప్రతి ఒక్కరు చదవాల్సిన పుస్తకం 'ఆమె సూర్యుడిని కబళించింది' అన్నారు.

**దుర్గాదేవి ఆరాధకుడిని**

అన్ని శక్తులకు మూలం దుర్గాదేవి అని, తాను దుర్గాదేవి ఆరాధకుడిని పవన్ కళ్యాణ్ తెలిపారు. మన దేశంలో స్త్రీకి ఎంతటి గౌరవం ఇస్తారంటే ప్రతి దేవుని పేరు ముందు అమ్మవారి పేరు ఉంటుంది. భాండాసురుడు అనే రాక్షసుడిని దేవతలెవరూ సంహరించలేని తరుణంలో శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా శక్తి స్వరూపిణిగా అవతరించి ఆ రాక్షసుడిని అంతమొందించిందన్నారు. జనసేన పార్టీ మహిళా విభాగానికి పేరు పెట్టాల్సి వచ్చినప్పుడు పోరాట పటిమకు నిదర్శనంగా నిలిచే ఝాన్సీ లక్ష్మీ బాయి పేరు ఎంచుకున్నట్లు తెలిపారు. కేవలం రాజకీయల కోసమే కాకుండా, ప్రజల గురించి, పార్టీ గురించి పోరాడేందుకు ముందు వరుసలో మహిళలు ఉండాలనే స్ఫూర్తితోనే ఈ పేరు పెట్టానని గుర్తుచేసుకున్నారు. నాకు చిన్నప్పుడు ఏదైనా విషయంలో భయం వేసినప్పుడు అమ్మ చెప్పిన ధైర్యం ఎప్పటికీ గుర్తుంటుందని, సగటు భారతీయ సమాజంలో మహిళలు చెప్పే ధైర్యం ముందుకు నడిపించే ఆయుధంగా పని చేస్తుందన్నారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# కొండా Vs పొంగులేటి.. టెండర్ వార్

చేశారని తెలుస్తోంది. తన శాఖలో ఆయన జోక్యం ఎక్కువైందని సీఎం దృష్టికి తీసుకొచ్చినట్టు సమాచారం. ఈ మధ్య మేడారం వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. ఆ పనులే ఇద్దరి మంత్రుల మధ్య చిచ్చు పెట్టినట్టు చెబుతున్నారు. మేడారం పనుల్లో ఏడు కోట్ల విలువైన టెండర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలను ఇచ్చారను అంటున్నారు. తనకు తెలియకుండా తన మంత్రిత్వశాఖ పనుల్లో పొంగులేటి పెత్తనమేంటంటూ సురేఖ మండిపడ్డారని బోగట్టా.

**ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమైన కొండా సురేఖ**

పొంగులేటిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. ఇక్కడ పరిష్కారం లభించలేదని భావిస్తున్న కొండా సురేఖ ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆదివారం ఢిల్లీ బయల్దేరి వెళ్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సోమవారం అధినాయకత్వం అపాయింట్‌మెంట్ తీసుకొని పొంగులేటిపై ఫిర్యాదు చేస్తారని ఆమె సన్నిహితులు అంటున్న మాట.

**పెరుగుతున్న మంత్రుల పంచాయితీలు**

ఈ మధ్య కాలంలో మంత్రుల మధ్య పంచాయితీలు పెరిగిపోతున్నాయి. ప్రతిపక్షాల ఎత్తును గ్రహించి వాటికి అనుగుణంగా పైఎత్తులు వేయాల్సిన టైంలో ఇలా సొంత నేతల పంచాయితీలు ఏంటని ప్రభుత్వం, పార్టీ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదట్లో అసలు ముఖ్యమంత్రితోనే ఏ మంత్రికి పడటం లేదని ప్రచారం జరిగింది. దాన్ని ముఖ్యమంత్రితోపాటు మంత్రులంతా ఖండించారు. తర్వాత నల్గొండ మంత్రుల మధ్య పంచాయితీ నడిచింది. బహిరంగంగానే వారిద్దరు మోహాలు చిట్లించుకున్న సంగతి ప్రజలంతా చూశారు. అది కాస్త ముగిసిపోయిందని అనుకున్న టైంలో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య గొడవ రచ్చకెక్కింది. బహిరంగ వేదికపైనే ఇద్దరూ తిట్టుకున్నారు. మొత్తానికి పీసీసీ జోక్యం చేసుకొని పొన్నంతో సారీ చెప్పించి అడ్లూరిని కూల్ చేశారు. ఇలా ఆ వివాదాన్ని పరిష్కరించి ఇటు తిరిగే సరికి ఇక్కడ పొంగులేటి, కొండా సురేఖ మధ్య వార్ షురూ అయ్యింది. దీన్ని ఎలా పరిష్కరిస్తారో అన్న చర్చ పార్టీలో నడుస్తోంది. నిత్యం ప్రోటోకాల్ వివాదాలు, ప్రయార్టీ ఇవ్వడం లేదన్న మోహాలు మాడ్చుకున్న ఘటనలు రోజూ చూస్తూనే ఉన్నాం. వీటి సంగతి పీసీసీ చూసుకుంటోంది. కానీ అన్నింటినీ పరిష్కరించాల్సిన మంత్రులే ఇలా తగవులాడుకోవడం పార్టీని ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతోందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఇలాంటిది ఎవరికి మంచిది కాదని అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణలో మరో సర్వే

స్వీకరిస్తుంది. దీనికోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సర్వే చివరి తేదీ ఈనెల 25 గా ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇంటింటి సర్వేను చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సర్వే కోసం రూ. 150 కోట్లు ఖర్చు పెట్టింది. ఆ గణాంకాలను వివిధ ప్రజా సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లకు వినియోగించుకుంది రాష్ట్ర సర్కార్. అయితే తాజాగా మరో సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. 2047 లక్ష్యాలను నిర్దేశించుకుని మీ స్వరం- మీ దృష్టి- మన భవిష్యత్తు నినాదంతో తెలంగాణ రైజింగ్ విజన్- 2047 పేరుమీద సిటిజన్ సర్వేను శుక్రవారం ప్రారంభించింది. అక్టోబర్ 25వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని, అభిప్రాయాలను, ఆలోచనలను పంచుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పేర్కొన్నారు. ఈ సర్వే కోసం కేవలం 5-6 నిమిషాలు సమయం కేటాయిస్తే చాలని స్పష్టం చేశారు. ఈ సర్వేలో యువకులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, వృద్ధులు అన్ని వర్గాల వారు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా 8 అంశాలపై సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో భాగంగా మీ ప్రాంతానికి ప్రధానంగా ఏం కోరుకుంటున్నారో అందులో వివరంగా తెలపాలి. మీ జిల్లాకు, లేదా మండలానికి స్కూళ్లు, ఆస్పత్రులు, నగరాల్లో మాదిరిగానే ఉపాధి ఉద్యోగాలు, మహిళలకు భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో అత్యాధునిక సేవలు తదితర అంశాలపై ప్రాధాన్యత క్రమంలో పేర్కొనాలని సర్వేలో వివరించారు.

# కల్తీ మద్యం నిరోధించేందుకు యాప్

అమరావతి కల్తీ మద్యం తయారీదారులు, వ్యాపారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ములకలచెరువు కల్తీ మద్యం తయారీదారులను అరెస్టు చేసినట్లు చెప్పారు. అయితే, కొందరు వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసం కల్తీ మద్యం కేసు గురించి తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యం తయారీని నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక యాప్‌ను ప్రవేశపెట్టబోతోందని తెలిపారు. మద్యం బాటిళ్లపై ఉన్న హోలోగ్రామ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఉత్పత్తి కల్తీదా లేక అసలుదా అని వినియోగదారులు తెలుసుకోవచ్చని చెప్పారు.

**జీఎస్టీ 2.0 సంస్కరణలు,కల్తీ మద్యంపై చర్యలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రవేశపెట్టిందని ముఖ్యమంత్రి చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయని, ఇది పేదలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను ప్రజలకు వివరించడానికి అక్టోబరు 16న ప్రధాని మోడీ కర్నూలు జిల్లాను సందర్శించనున్నారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

**పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలకు అభ్యంతరాలపై**

పీపీపీ విధానంలో కొత్త మెడికల్ కాలేజీల అభివృద్ధిపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంపై ముఖ్యమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంలో ఏర్పాటు చేసే వైద్య కళాశాలల ద్వారా అదనంగా 110 మెడికల్ సీట్లు లభిస్తాయని ఆయన వివరించారు. ఈ విధానంలో కళాశాలలు రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయని, అదే ప్రభుత్వం నేరుగా అభివృద్ధి చేపడితే ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇరవై ఏళ్లు పడుతుందని ఆయన స్పష్టం చేశారు.

**స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ప్రారంభం**

అంతకుముందు సీఎం చంద్రబాబు నెల్లూరులోని మైపాడు గేట్ వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. వీధి వ్యాపారులకు లబ్ధి చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 30 మాడ్యులర్ కంటైనర్లలో 120 షాపులను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా వ్యాపారం చేస్తున్న వీధి వ్యాపారులు ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటుతో ఇప్పుడు చిన్న పారిశ్రామికవేత్తలుగా (ఎంటర్‌ప్రెన్యూర్స్) మారారని తెలిపారు. షాపులను పారదర్శకంగా కేటాయించామని చెప్పిన చంద్రబాబు లబ్ధిదారులతో వర్చువల్‌గా మాట్లాడారు.

శాశ్వత దుకాణాలు దక్కడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ అనేది వీధి వ్యాపారులను చిన్న పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన వినూత్న ఆలోచన అని ముఖ్యమంత్రి అన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రారంభించిందని గుర్తుచేశారు. డ్వాక్రా గ్రూపుల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ లబ్ధిదారులు, ముఖ్యంగా మహిళలు వర్చువల్‌గా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తమ జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చేపడుతున్న ప్రయత్నాలకు ముఖ్యమంత్రి మద్దతు ఇస్తున్నారని వారు కొనియాడారు.

# బెంగాల్ లో మరో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

ఆర్జీ కర్ వైద్య కళాశాల ఘటన మరువకముందే, పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ బర్ధమాన్ జిల్లా దుర్గాపూర్‌లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న ఒడిశాకు చెందిన విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైంది. ఈ అమానవీయ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన బాధితురాలు శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో తన క్లాస్‌మేట్‌తో కలిసి భోజనం కోసం కాలేజీ ప్రాంగణం నుంచి బయటకు వచ్చింది. ఆ సమయంలో కొందరు దుండగులు వారిని అడ్డగించి వేధించడం మొదలుపెట్టారు. భయంతో ఆమె స్నేహితుడు అక్కడి నుంచి పారిపోగా, ఒంటరిగా చిక్కిన యువతిని సమీపంలోని పొదల్లోకి లాక్కెళ్లి ఈ దారుణానికి పాల్పడ్డారని అసన్సోల్-దుర్గాపూర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. అనంతరం నిందితులు ఆమె ఫోన్‌ను కూడా లాక్కుని పరారయ్యారు.

ఈ ఘటనపై కాలేజీ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనతో ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. "ఇక్కడ మా కుమార్తె చదువును కొనసాగించబోము. ఈ ఘటనపై స్థానిక బీజేపీ నాయకత్వం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. గతంలో సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య కేసు తరహాలోనే ఈ కేసు వివరాలను కూడా కప్పిపుచ్చే ప్రయత్నం జరగకూడదని వారు డిమాండ్ చేశారు.

# అన్నపర్రు హాస్టల్ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా

అమరావతి గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రులోని బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మంత్రి సవిత, ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆసుపత్రిలో (జీజీహెచ్) 24 మంది విద్యార్థులు చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. వారిలో ఒక విద్యార్థికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం నిపుణుల సలహా మేరకు మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. మిగిలిన విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి సవిత ముఖ్యమంత్రికి తెలియజేశారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా మిగిలిన వారందరినీ డిశ్చార్జ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

విద్యార్థులు పూర్తిగా కోలుకున్న తర్వాతే వారిని డిశ్చార్జ్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. హాస్టల్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఆయన ఆరా తీశారు. అన్నపర్రు గ్రామంతో పాటు హాస్టల్ ప్రాంగణంలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సవిత ఈ సందర్భంగా వివరించారు. కలుషిత ఆహారం వల్లే ఈ ఘటన జరిగి ఉండవచ్చని వైద్యులు ప్రాథమికంగా భావిస్తున్నట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నిర్ధారణ కోసం నీరు, ఆహార నమూనాలను ల్యాబ్‌కు పంపించామని, ఆ నివేదికలు వచ్చిన వెంటనే వాటి ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిలో ఉన్న చిన్నారుల ఆరోగ్యానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని మంత్రి, అధికారులను ఆదేశించారు.

# ముఖ్య ఎన్నికల అధికారికి బెదిరింపులు

కోల్కతా పశ్చిమ బెంగాల్ ముఖ్య ఎన్నికల అధికారి మనోజ్ అగర్వాల్‌ను అవినీతి ఆరోపణల పేరిట ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెదిరించినట్లు వార్తలు రావడంతో ఈ వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను అందజేయాలని ఈసీ కోరినట్లు జాతీయ మీడియాలో కథనం వెలువడింది. బెంగాల్ సీఈవో మనోజ్ అగర్వాల్ రాష్ట్రంలోని అధికారులను బెదిరిస్తున్నారని, తన పరిధిని దాటి వ్యవహరిస్తే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలను బహిర్గతం చేస్తానని మమతా బెనర్జీ ఇటీవల ఒక సమావేశంలో వ్యాఖ్యానించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఫుటేజీని, దాని అనువాద ప్రతిని అందజేయాలని సీఈవో కార్యాలయానికి ఈసీ సూచనలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మమతా బెనర్జీ వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీ ఎమ్మెల్యేల బృందం ఎన్నికల సంఘానికి ఒక లేఖను సమర్పించింది. ఎన్నికల అధికారిని బెదిరించినందుకు ముఖ్యమంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఉద్యోగాలు ఇచ్చేవారుగా యువత ఉండాలి

కోయంబత్తూరు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తెలంగాణ ఆవిష్కరణల ప్రస్థానాన్ని జాతీయ వేదికపై చాటిచెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ గురించి ప్రస్తావించారు. తాము నిర్వహించిన ఫార్ములా ఈ రేసు కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదని, ఆవిష్కరణలు, క్లీన్ మొబిలిటీ, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణ కేంద్రంగా ప్రపంచ వేదికపై అడుగుపెట్టిందనడానికి ప్రతీక అని కేటీఆర్ స్పష్టం చేశారు. కోయంబత్తూరులో శనివారం జరిగిన 10వ ఎఫ్ఎంఏఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలు 2025కి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా, దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు.

**హైదరాబాద్ నగరంపై అంతర్జాతీయ దృష్టి**

కేటీఆర్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎలక్ట్రిక్ కార్లు హైదరాబాద్ వీధుల్లో పరుగులు తీసినప్పుడు, భవిష్యత్తు కోసం తెలంగాణ సిద్ధంగా ఉందని రుజువైంది. ఈ ఫార్ములా ఈ రేసు దాదాపు రూ. 700 కోట్ల ఆర్థిక కార్యకలాపాన్ని సృష్టించి, అంతర్జాతీయ దృష్టిని హైదరాబాద్ నగరం వైపు మళ్లించింది" అని పేర్కొన్నారు. ఈ ఫార్ములా-ఈ ఈవెంట్ ఒక ఆరంభం మాత్రమేనని, తెలంగాణ స్థిరమైన, సాంకేతికత ఆధారిత పారిశ్రామిక వృద్ధి లక్ష్యాన్ని కలిగి ఉందని, త్వరలోనే హైదరాబాద్ భారతదేశ మొబిలిటీ వ్యాలీ'గా ఆవిర్భవించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మోటార్‌స్పోర్ట్స్ అంటే కేవలం వేగం కాదుబీ అది తమ సామర్థ్యాలను పరీక్షించుకోవడం, హద్దులను ఛేదించడం, ఎంత దూరం వెళ్లగలమో తెలుసుకోవడం అని, జీవితంలో యువత కూడా రేసు కారు మాదిరి దూసుకుపోవాలని కేటీఆర్ అన్నారు. ఐటీ మంత్రిగా తన హయాంలో, ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన టీ-హబ్, భారతదేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రమైన టీ-వర్క్స్ వంటి సంస్థల ద్వారా తెలంగాణ అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను ఎలా నిర్మించిందో కేటీఆర్ వివరించారు. "ఒక ఆలోచన టీ-హబ్ నుండి టీ-వర్క్స్‌కు వెళ్లడానికి ఒక టీ తాగేంత సమయం మాత్రమే పడుతుంది" అంటూ ఆలోచన అమలు వేగాన్ని చమత్కరించారు.

**యువత ఉద్యోగాలు సృష్టించాలి: కేటీఆర్ పిలుపు**

వందలాది మంది యువ ఇంజనీర్లకు సందేశమిస్తూ, అవకాశాల కోసం ఎదురుచూడకుండా, వాటిని మీరే సృష్టించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "మీరు సొంతంగా ఒక క్యూను సృష్టించగలిగినప్పుడు, ఇతరులు ఏర్పాటు చేసిన క్యూలో ఎందుకు నిలబడాలి?" అని ప్రశ్నించారు. "ఉద్యోగాలు వెతికేవారుగా కాకుండా, ఉద్యోగాలు ఇచ్చేవారుగా మారండి. మీరు పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత, మీ సొంత సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారు" అని ఆయన ఉద్బోధించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయాణాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాదని చాలామంది సందేహించారని, కానీ, "ఇప్పుడు 11 సంవత్సరాల తర్వాత, అనేక రంగాలలో దేశానికి ఆదర్శంగా నిలబడ్డాము. తెలంగాణ సాధించిన ప్రగతి విశ్వాసానికి పట్టుదలకు దర్శనీకత నిదర్శనం అన్నారు.

**జెన్ జీ కు కేటీఆర్ కీలక సందేశం**

నేటి యువతరం,ెన్ జీ కు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తూ, కేటీఆర్ ఆదాయం కంటే ప్రభావానికి, అధికారం కంటే ప్రామాణికతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వేగం, విస్తరణ పట్ల ఆకలిని కలిగి ఉండాలని సూచించారు. మీరు ఇతరులు అనుకున్నదాని కంటే తెలివైనవారు, బాధ్యత కలిగినవారు. భారతదేశాన్ని ముందుకు నడిపించేది మీరే" అని విద్యార్థులకు తెలిపారు. మోటార్‌స్పోర్ట్స్ అయినా, పాలన అయినా, జీవితంలో అయినా విజయం కేవలం యాదృచ్ఛికంగా రాదని, "మనం అవకాశాలను రూపొందించుకోవాలి, ధైర్యంతో అమలు చేయాలి. అప్పుడే భవిష్యత్తు ఉంటుందని" కేటీఆర్ స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన

న్యూఢిల్లీ టాలీవుడ్ అగ్రహీరో, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఆయన అర్ధాంగి ఉపాసన కొణిదెల శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇటీవల తాను ప్రారంభించిన ఆర్చరీ (విలువిద్య) లీగ్ విజయవంతమైన నేపథ్యంలో ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ సమావేశంలో, భారతదేశంలో విలువిద్యకు పూర్వ వైభవం తీసుకువచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఆర్చరీ లీగ్ గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు తెలుస్తోంది. దేశంలో ఈ క్రీడను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం, యువతను ప్రోత్సహించడం వంటి అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ప్రధానితో చరణ్, ఉపాసన దంపతులు ఎంతో ఉత్సాహంగా మాట్లాడుతున్న దృశ్యాలు ఫొటోలలో కనిపించాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధనుస్సు చేతబట్టారు. భారత్‌లో ఐపీఎల్, ప్రో కబడ్డీ లీగ్‌ల తరహాలోనే విలువిద్య కోసం ప్రత్యేకంగా 2025లో తొలిసారిగా ఆర్చరీ లీగ్‌ను ఢిల్లీలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, తమిళనాడు, ఝార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ సహా మొత్తం ఆరు రాష్ట్రాల జట్లు పోటీపడ్డాయి. దేశీయ క్రీడలను ప్రోత్సహించేందుకు రామ్ చరణ్ ముందుకు రావడం, ఈ లీగ్‌కు విశేష ఆదరణ లభించడం గమనార్హం. ఈ లీగ్ విజయం గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ఈ క్రీడకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని పలువురు భావిస్తున్నారు.

## యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం..

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావొచ్చని తెలిపారు..

## గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.గండీడ్ మండలం చెన్నాయపల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని మాలగుడిసెలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరోజు పరిగి ఎమ్మెల్యే %ు% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.లి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాల పెద్ద అంజిలయ్య, చిన్న అంజిలయ్య, మాల రమేష్, మాల సురేష్,మాల కృష్ణ,కర్నె వెంకటయ్య,కర్నె రమేష్,బాధురి వెంకటయ్య,గిరిమోని మొగులయ్య తదితరులు సహా సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.లి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

## తెలంగాణ బీసీల పట్ల ప్రేమలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో అమర వీరుల స్తూపం వద్ద నిరసన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ

రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన ఆమోదించని కేంద్ర ప్రభుత్వం పై సీరియస్ అయ్యారు.రాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం అన్ని ఆయన అభిప్రాయపడారు.రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42% రిజర్వేషన్లు ప్రకటించ చేయాలి.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వడానికి సిద్ధంగా కాకపోవడం సిగ్గుచేటు అన్నారుఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నాయకత్వం రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఒప్పించాలని లేకపోతే ఈ రాష్ట్ర బీసీల అందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని లేకుండా చేస్తే తప్ప 42 శాతం రిజర్వేషన్లు బీసీలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమైంది.

కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బీసీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర బిజెపి ప్రభుత్వం కల్పించింది కాబట్టి పోరాటం ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలి.రెండవది కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ద్వారా న్యాయపరమైన పద్ధతిలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు చూడాలిఅన్నారులి ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్

పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సతీష్, నవీన్ కుమార్ నాయకులు మహమ్మద్ అగ్బార్ గోపాల్ శ్రీనివాస్ మహేందర్ గోపాల్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం ఉక్కుపాదం

**డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు**

**కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా తరగతులు..**

**ప్రమాదాల నియంత్రణ కొరకు పరిశ్రమలు కట్టుబడి ఉండాలి...**

**ప్రతి కార్మికుని ప్రాణం ఎంతో విలువైంది....**

**కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే....**






కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11, సత్యమేవ జయతే ప్రతినిధి:-

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో పలు పరిశ్రమల ఉద్యోగులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి పరిశ్రమలో ప్రతి కార్మికుడు భద్రత పట్ల శిక్షణ పొందేటట్లు యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఈ తరగతుల వల్ల ప్రమాదాల నివారణ చాలావరకు తగ్గుతుందని ఆయన తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి పరిశ్రమ జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100% అభివృద్ధి సాధించినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని వారిపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల శిక్షణ కొరకు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ఇంటర్నెట్లో భద్రత ప్రమాణాలపై విషయాలు తెలుసుకొని సైతం క్రింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వచ్చని ఆయన అన్నారు.కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వారిని అభినందించారు.

కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు తపస్ సాహ మాట్లాడుతూ .....

నాడు చిన్న వాట్సాప్ గ్రూప్ గా ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేల మందితో నడుస్తుందని నిత్యం పరిశ్రమలలో ఎదుర్కొనే సమస్యల పట్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పారిశ్రామిక రంగాలలో చేసే ప్రతి ఉద్యోగులకు శిక్షణ లభించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. యాజమాన్యం భద్రత ప్రమాణాల విషయాలలో పూర్తిగా సహకరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. చిన్న చిన్న ఉద్యోగులతో ప్రారంభమైన ఈ సంస్థ చేసే ప్రతి శిక్షణా కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆరోభిందో %ు% ఆపిటోరియా ఫార్మా ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, బిఎస్%ు% బి సేఫ్టీ సిస్టమ్స్ చెన్నై రాష్ట్ర అధ్యక్షుడు బి జయ, శంకర్, గ్రాన్యూవల్స్ ఇండియా లిమిటెడ్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ మెట్లపల్లి శ్రీనివాస్,3ఎం జనరల్ మేనేజర్ ఏ సందీప్ కుమార్, వియాష్ లైఫ్ సెన్స్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంసన్, మరియు కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) సభ్యులు ఏ సూర్య ప్రకాష్, ఈ తిరుపతి,పి రామకృష్ణ, చంద్రకాంత్, జి జగదీష్, ఏ మురళీకృష్ణ, హరిబుకీయ, తోపాటు సుమారు 72 పరిశ్రమల ప్రతినిధులు ఈ ఒకరోజు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల పరిశ్రమలలో క్రింది స్థాయి వారికి తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

## బీజేపీ నాయకుడు ఆత్మహత్య కారకులను శిక్షించాలని రాస్తారోకో



సత్యమేవ జయతే - మంచిర్యాలమంచిర్యాల : బీజేపీ వేమనపల్లి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు తాండూర్ మండల కేంద్రం ఐబీ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. వేమనపల్లి ఎస్సైను సస్పెండ్ చేయాలని , బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న బీజేపీపై కక్ష సాధింపు చర్యలో భాగంగా మండల అధ్యక్షుడు పై అక్రమంగా కేసు బనాయించి ఆత్మహత్యకు కారణమయ్యారని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, పులగం తిరుపతి, తుకారం, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, సీతాల్, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కార్యదర్శి గాదే రాజేశం, నాయకులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ రోడ్లకు 'ఆర్.ఆర్.ఆర్.' రవీందర్ రెడ్డి ఊపిరి: ప్రజా సేవకుడికి ప్రజల జేజేలు..



### - నాగిరెడ్డిపల్లి - శంకర్‌పల్లి రోడ్డు ప్రమాదాలకు చెక్ - స్వచ్ఛందంగా గుంతలు పూడ్చి, మొక్కలు తొలగించిన రవీందర్ రెడ్డి -

సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, అక్టోబర్ 11:వికారాబాద్ జిల్లాలో రహదారుల దుస్థితి, తరచూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో, రత్నమొల్ల రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్.) చొరవతో చేపట్టిన తక్షణ మరమ్మతు పనులకు స్థానికుల నుంచి విశేష అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా సమస్యలపై రవీందర్ రెడ్డి స్పందించిన తీరు స్థానికులకు ఆదర్శంగా నిలిచింది. వికారాబాద్ నుండి శంకర్‌పల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన రవీందర్ రెడ్డి, ఏ అధికారిక సహాయం లేకుండానే స్వచ్ఛందంగా రంగంలోకి దిగారు.

శనివారం నాడు, నాగిరెడ్డిపల్లి గ్రామం నుంచి మెయిన్ రోడ్డు వరకు, అలాగే తిమ్మారెడ్డిపల్లి గ్రామం నుంచి మెయిన్ రోడ్డు వరకు పెరిగిపోయిన పిచ్చి మొక్కలను ఆయన పర్యవేక్షణలో తొలగించారు. అంతేకాకుండా, ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలలో మొరం మట్టి వేయించి, ప్రయాణానికి సురక్షితమైన మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రవీందర్ రెడ్డి చూపిన ఈ నిబద్ధతను స్థానిక ప్రజలు కొనియాడారు.అయితే, ప్రజలకు సేవ చేయాలనే తపనతో స్వచ్ఛందంగా పనులు చేయిస్తున్న రవీందర్ రెడ్డి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ఓర్వలేని కొందరు రాజకీయ నాయకులు ఆయనపై నిరాధార విమర్శలకు, దాడులకు దిగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

"ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న సామాన్య వ్యక్తిపై ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య విలువలకు తగవు" అని స్థానికులు తీవ్రంగా అభిప్రాయపడ్డారు. ప్రజలను దైవంగా భావించి సేవచేస్తున్న రవీందర్ రెడ్డి వంటి నాయకత్వానికి సమాజం అండగా నిలవాలని, మంచి నాయకులను ప్రోత్సహించాలని నవాబుపేట్ ప్రజలు కోరుకుంటున్నారు.

## పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత" అవగాహన సమావేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. పరిగి మండలం నస్కల్ గ్రామంలోని రైతు వేదికలో పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే %ట% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ…"దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలకమైన స్థానం కలిగి ఉంది.ముఖ్యంగా పప్పుధాన్యాల ఉత్పత్తిలో రైతులు ఆత్మనిర్భరులుగా మారాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్పత్తి పెంపుతో పాటు మార్కెటింగ్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలి," అని సూచించారు.అలాగే, పప్పుధాన్యాల పంటలకు మార్కెట్ విలువ పెరగాలంటే సమయానికి విత్తనాలు, సరైన నిల్వ సదుపాయాలు, మరియు రైతు సమూహాల మధ్య సమన్వయం అత్యంత అవసరం అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.రైతులకు పంటలపై అవగాహన పెంచుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో పంటలకు సరైన ఎరువులు మరియు మందులు వాడడం ద్వారా ఉత్పత్తిని పెంచి ఎక్కువ లాభాలు పొందవచ్చని ఎమ్మెల్యే గారు సూచించారు.అలాగే వ్యవసాయ శాఖ అధికారులు కూడా గ్రామాల్లోకి వెళ్లి రైతులకు పండించే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గారు సూచించారు.లిఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సమూహాల ప్రతినిధులు, మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో ఇంటింటా సౌభాగ్యం :వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సి నరేందర్ ....



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలమేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ లోని గిరిగెట్ పల్లి జాంబాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్డర్ కాపీ లను లబ్ధిదారులకు అందించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ సి నరేందర్. మరియు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మన్ సింగ్, , బాల్ సింగ్, గోపాల్ అనంతయ్య, సోను వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు...

## సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నా : ఎమ్మెల్యే కూనంనేని



సత్యమేవ జయతే - కత్తగూడెంకొత్తగూడెం : చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో రాజీ పడబోనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్యే పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ నుంచి హేమచంద్రపురం గ్రామానికి వెళ్ళే రోడ్డును మున్సిపల్, సింగరేణి, ఎలక్ట్రికల్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. శేషగిరినగర్ గ్రామానికి వెళ్లే ఈ ప్రధాన రోడ్ అంతా గతుకుల మయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడుతుండగా, ఈ రోడ్ నిర్మాణానికి సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సుమారు రూ. 2. 50కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

డబుల్ లైన్ రోడ్ వేయాలంటే భారీ వృక్షాలు అడ్డుగా ఉన్నాయని, అదే విధంగా ఈ శేషగిరినగర్ గ్రామం మీదుగా పట్టణానికి మిషన్ భగీరథ పైపులైన్ సైతం ఉందని దీనిపై చర్చించి ఏ విధంగా పనులు చేపట్టాలనే అంశంపై చర్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీలైనంత తొందరలోనే క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని, అదే విధంగా బస్టాండ్ సెంటర్ నుంచి రైటర్ బస్తీలోని త్రిమాతా శక్తి దేవాలయం వరకు రోడ్ వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోడూరు సుజాత, సింగరేణి డీవైజీఎం(సివిల్) సూర్యనారాయణ, ఎస్ఈ రాజేంద్రప్రసాద్, టీఎస్ఎన్పీడీసీఎల్ డీఈ రంగస్వామి, ఏడీఈ హేమచంద్రబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, వంగా వెంకట్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు..

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల పెల్లి తిరుపతి

సత్యమేవ జయతే - కరీంనగర్‌కరీంనగర్ : బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి లేదని, బీసీ బిల్లుకు పూర్తి వ్యతిరేకమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ సానుకూలంగా ఉన్నట్లయితే హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్లు ఎందుకు వేయలేదన్నారు. గతంలో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్ 42 శాతం ఆమోదం పొందితే కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరొస్తుందనే రాజకీయ దురుద్యేశముతో బీజేపీ ఉందన్నారు. దేశవ్యాప్తంగా బలహీనవర్గాలు తమపై జరుగుతున్న కుట్రలు, వివక్షను గ్రహించి రాబోయే భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతాయన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు సామాజిక ఉద్యమానికి సిద్ధం కావాలనన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్,



మండల యూత్ అధ్యక్షుడు గుడిసె మల్లికార్జున్, సోషల్ మీడియా మండల కన్వీనర్ గుజ్జుల రాజు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి గంగుల లింగం, మండల నాయకులు బండారుపల్లి రాజు, సంద బోయిన పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చెల్లించాల్సిన బోనస్ ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టత ఇవ్వాలి..! కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన రైతన్నలు

సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వంకు రైతులంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమని.. రైతులు గత సీజన్‌లో పండించిన వరి పంటకు ప్రభుత్వం బోనస్ చెల్లించలేదని, మళ్లీ ఖరీఫ్ సీజన్లు కూడా కోతలు మొదలయ్యాయని కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు బోనస్ గురించి స్వస్థత ఇవ్వలేదని, బోనస్ విషయంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కాబట్టి ప్రభుత్వం బోనస్ విషయంలో వెంటనే స్పష్టత ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

గత సీజన్ పంటకు సంబంధించిన బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట పొతంగల్ %-% కోటగిరి ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రైతులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా రైతుల తరుపున రైతులు తెల్ల రవికుమార్, ఏముల నవీన్ మాట్లాడుతూ గత రబీ సీజన్‌లో ఆరుకాలం కష్టపడి రైతులు వరి పంటను పండించారని, మండుటెండలను సైతం లెక్కచేయకుండా బోనస్‌పై ఆశతో ఎండలో వడ్లను ఆరబెట్టారని, ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించారని, కానీ రైతులు వడ్లు విక్రయించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం రైతులకు బోనస్ చెల్లించలేదని మండిపడ్డారు.

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతులు చెల్లించాల్సిన బోనస్ విషయంలో తమకు న్యాయం చేయాలని తమకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోటగిరి -పోతంగల్ ప్రధాన రహదారిపై మండుటెండలో రోడ్డు పైన బైటయించారు. అధికారులు వచ్చి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు భరోసా కలిగేలా హామీ ఇవ్వాలని అప్పుడే ఆందోళన విరమిస్తామని లేకపోతే ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని రైతులు భీష్మించి కూర్చున్నారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ గంగాధర్ ఇంచార్జ్ ఎస్ఐ సాయన్న ఘటన స్థలానికి చేరుకున్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోనస్ విషయంలో భరోసా కల్పించాలని, బోనస్ పట్ల తమకు ఎన్ని రోజుల్లో స్పష్టత ఇస్తారని చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల బోనస్ విషయంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మూడు రోజులు బోనస్ విషయంలో స్పష్టత ఇవ్వాలని రైతుల డిమాండ్ చేశారు. మంగళవారం లోపు స్వస్థత ఇవ్వకుంటే బుధవారం రోజున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు. ప్రస్తుత





సీజన్లో కూడా కొనుగోలు కేంద్రాల్లో రైతుల దగ్గర నుంచి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ గంగాధర్ కు రైతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రైతులు మామిడి శ్రీనివాస్, మామిడి అశోక్, పాకాల లక్ష్మణ్, మోహన్ రావు, భవానీపేట్ శ్రీనివాస, రమణ, ప్రభాకర్, వాసుబాబు, శ్రీనివాస రావు. ఏముల నవీన్, రవికుమార్, అరవింద్, గంగప్రసాద్ గౌడ్, మామిడి సాయిలు తదితరులు ఉన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి



నల్లగొండ : బీసీలకు రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగూడ జనార్దన్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో గల అమరవీరుల స్థూపం వద్ద ఈ నెల 14న జరిగే 'రాష్ట్ర వ్యాప్త బంద్' ను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టులను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల 42 శాతం రిజర్వేషన్లపై జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఈ నెల 14న జరిగే 'రాష్ట్ర వ్యాప్త బంద్' చరిత్రలో ఎన్నడు జరగని విధంగా బీసీ లోకం చేపట్టాలని, గ్రామాల్లో సైతం ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . చట్ట సభలలో రిజర్వేషన్లు సాధించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బద్ధంగా బిసిల ఆత్మగౌరవం కోసం, అవమానాలకు వ్యతిరేకంగా కొనసాగుతుంది అన్నారు. హైకోర్టు ఎన్నికల ప్రక్రియను ఆపడం దురదృష్టకరమని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్నికలను అపరాదని, గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఆ ఆదేశాలకు విరుద్ధంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఈ నిర్ణయిం రాష్ట్రంలోని 56 శాతం బిసి ప్రజల హక్కులకు విఘాతం కలిగి స్తుందని, బీసిల ఆత్మగౌరవం దెబ్బతినడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకోవచ్చని రాజ్యాంగంలోని 243/ డి6 షెడ్యూల్ స్పష్టంగా ఉందని అన్నారు. కానీ, రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. బీసీలు ఎంత ఉన్నారో.. తనుకు అంత రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లోనూ పెట్టాలని పోరాడుతున్నామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. రిజర్వేషన్లపై బీసీలు గంపెడాశలు పెట్టుకున్నారని, ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సత్యమేవ జయతే

ఆదివారం 12 అక్టోబర్ 2025

## గంజాయి మొక్కలను ధ్వంసం చేశారని..

## పోలీసులపై తండావాసుల రాళ్ల దాడి



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాలోని చల్లగిద్దా తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గంజాయి మొక్కలను ధ్వంసం చేశారని పోలీసులపై తండా వాసులు రాళ్ల దాడికి పాల్పడ్డారు.

చల్లగిద్దా తండాలో గంజాయి సాగు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు ఇవాళ ఉదయం తండాకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పత్తి చేనులో గంజాయి మొక్కలు కనిపించగా, వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై తండా వాసులు దాడికి దిగారు. రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. అంతటితో ఆగకుండా పోలీసుల సెల్‌ఫోన్లను తండా వాసులు లాక్కున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ పోలీసు బలగాలతో చల్లగిద్దా తండాకు చేరుకున్నారు.

## మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా..? పీహెచ్‌సీ తనిఖీలో కలెక్టర్ రాహుల్ రాజ్



సత్యమేవ జయతే - చేగుంటచేగుంట : పల్లె దవాఖానలో పరిశుభ్రంగా ఉండాలని, వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తనిఖీలు నిర్వహించారు. మెదక్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి సారించారు.

చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీని తనిఖీ చేయడంతోపాటు అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖానలో ఓపీ రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని.. మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీలు అయ్యాయి, అవి ఏ ఆసుపత్రులలో అయ్యాయో అని ఆరాతీశారు. పల్లె దవాఖానలో పరిశుభ్రంగా ఉంచుకోవడం , వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేయాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారం అందించటమే పోషణ అభియాన్ లక్ష్యం..

## అంగన్వాడి టీచర్ సరిత



సత్యమేవ జయతే. టేక్మాల్:పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ అభియాన్ లక్ష్యమని అంగన్వాడీ టీచర్ సరిత అన్నారు.. పోషణ పక్వాడ లో భాగంగా శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేట సెక్టార్ లోనీ ఎల్లంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పొషన్ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు సరిత, ప్రవళిక, దేవి, ఆధ్వర్యంలో నిర్వహించారు.. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందిస్తుందని దీనిని గ్రామంలోని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అంగన్వాడి కేంద్రంలో అందించేటటువంటి పాలు గుడ్లు ఆకుకూరలతో కూడినటువంటి భోజనం గర్భిణీలో బాలింతలు పిల్లలకు మంచి పోషిక విలువలతో కూడిన ఆహారం లభిస్తుందని అన్నారు.. తల్లి బిడ్డకు జన్మ ఇచ్చిన గంటలోపు ముర్ర పాలూ తప్పనిసరిగా అందించాలని అందులో పోషక విలువలు అధికంగా ఉంటాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రవళిక, దేవి, ఏఎన్ఎం అనసూయ,ఆయా బుజ్జమ్మ, ఆశా వర్కర్ రాణి, గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు..

## ఇ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్లకు లేని

# అభ్యంతరం బీసీ రిజర్వేషన్లకు ఎందుకు..?

### - నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్




సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి, అక్టోబర్ 11:చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు విధించిన స్టే బీసీ సమాజానికి తీవ్ర నిరాశ కలిగించిందని, ఇది బీసీల హక్కులపై చేసిన దాడిగా భావిస్తున్నామని నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు ు ఆర్థికంగా బలహీనమైన విభాగం రిజర్వేషన్లపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయరు, కానీ బీసీ రిజర్వేషన్లకు వస్తే ప్రతిసారి అడ్డంకులు సృష్టించడం ఆలోచనాత్మకంగా జరుగుతోందని విమర్శించారు.

బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ల చట్టం గవర్నర్ ఆమోదించి ఉంటే, ఈరోజు హైకోర్టులో స్టే వచ్చేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగపరమైన రక్షణ లభించాలంటే వాటిని తొందరగా తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ బాధ్యతను తీసుకోకపోవడం బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.

బీజేపీ వైఖరిపై మండిపడుతూ బీరయ్య యాదవ్ వ్యాఖ్యానించారు ు బీసీలకు మద్దతు ఇస్తామని చెప్పే బీజేపీ నేతలు వాస్తవానికి రాజకీయ లాభం కోసం మాటలు మార్చుకుంటున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందని చెబుతారు, మరోవైపు గవర్నర్‌పై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమవుతున్నారు. నిజంగా బీసీ సమాజం కోసం బీజేపీ కట్టుబడి ఉంటే ఇప్పటికీ బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ముందుకు వచ్చేది. కానీ బీసీల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చూపించడం, ఆర్థికంగా బలహీనమైన విభాగం రిజర్వేషన్లకు మౌనం వహించడం దురదృష్టకరం అని ఆయన అన్నారు.

స్వాతంత్రం వచ్చిన ఎనభై సంవత్సరాలు గడిచినా బీసీలు ఇంకా వెనుకబడిన వర్గంగా మిగిలిపోవడానికి కారణం రాజకీయ పార్టీల అజ్ఞానం, సామాజిక అన్యాయం, మరియు రాజ్యాంగ వ్యవస్థలోని వర్గపక్షపాతమని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచిన ప్రతిసారీ కోర్టులను వేదికగా చేసుకొని కొన్ని వర్గాలు అడ్డుకుంటున్నాయని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడంలో వెనుకంజ వేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

రాజకీయ పార్టీలు ఒకదానిపై మరొకటి నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులుగా మార్చేశాయని, ఇకపై బీసీలు మౌనం వహించరని హెచ్చరించారు. బీసీ హక్కులు చట్టబద్ధమైనవి, అవి ఎవరి కృపాపాత్రం కాదు అని ఆయన స్పష్టం చేశారు. బీసీల ఐక్యతే ఈ దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధించగలదని, ఈ పోరాటం ఇక ఆగదని ఆయన స్పష్టం చేశారు.

ఇకనైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఆ దిశగా చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. బీసీ సమాజం రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు పొందే వరకు నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాహుల్, బీసీ నాయకులు శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీ ఆశ చూపి రూ.50 కోట్లు వసూలు చేసి మోసం చేసిన



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : అమాయక ప్రజలకు అధిక వడ్డీ ఆశ చూపి మోసం చేసిన నిందితుడిని నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో వివరాలను వెల్లడించారు. జిల్లాలోని పీఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన రామవత్ బాలాజీ నాయక్ గత ఆరు సంవత్సరాలుగా అధిక వడ్డీ పేరుతో సుమారు రూ. 50 కోట్లను వసూలు చేశాడని, అసలు, వడ్డీని అడిగితే పారిపోయాడని వివరించారు .

రామవత్ బాలాజీ నాయక్ డిగ్రీ ఫెయిల్ అయి బంధువుల వద్ద రూ. 5 లక్షలు రూ. 2 వడ్డీకి తీసుకుని ఐస్‌క్రీం పార్లర్‌ను మొదుల పెట్టి నష్టపోయాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మరో రెండు లక్షలు రూ. 6 వడ్డీకి తీసుకుని మొదలు పెట్టాడు. చివరకు మరికొందరు రూ.10కు వడ్డీకి తీసుకుని ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తూ వచ్చాడు.

దీంతో అతడిపై నమ్మకం కుదరడంతో కొంత మంది ఏజెంట్లను నియమించుకుని అధిక వడ్డీ పేరుతో డబ్బులను వసూలు చేసి స్థిర ఆస్తులను, విలాసవంతమైన కార్లను, విల్లాలను సంపాదించు కున్నాడు. వచ్చిన కోట్ల డబ్బుతో మద్యం దుకాణాల కోసం, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయాడు. మరోవైపు వడ్డీకి డబ్బుల ఇచ్చిన ప్రజల నుంచి ఒత్తిళ్లు రావడంతో అతడు పారిపోయాడని ఎస్పీ వివరించారు.

బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అతడి వద్ద నుంచి పర్చునార్ కార్, స్కార్పియో కారు, మిర్యాలగూడ, హైయత్ నగర్ విలువైన ఆస్తి పత్రాలు , నేరేడుచర్ల, పలుగు తండాలో ఇల్లు, దామరచర్ల, వ్యవసాయ భూమి. బాధితుల రాసిచ్చిన ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించామని పేర్కొన్నారు.

## సమస్య ఎవరికి చెప్పుకోవాలో..? ఇంతకీ గ్రామాలను పట్టించుకునేవారెవరు..?

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : గ్రామాలు బాగుండాలంటే ప్రజల సమస్యలను వినేందుకు, వాటిని తీర్చేందుకు గ్రామపంచాయతీ పాలక వర్గం ఉండాలి. ఇంతకీ పాలకవర్గమే లేకుంటే మరి తమ గోడు వెళ్లబోసుకునేది ఎవరికి..? ఇదీ ప్రస్తుతం తెలంగాణలోని గ్రామాల్లో నెలకొన్న పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెలలు గడుస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా.. ? తమ ఊళ్లకు కొత్త పాలకవర్గం ఎప్పుడొస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

గ్రామ పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కుటుంబానికి పెద్ద దిక్కు లేని మాదిరిగా సర్పంచులు లేక గ్రామపంచాయతీలు బిక్కు బిక్కుమంటున్నాయి. గ్రామాలలో గొడవలు జరిగితే న్యాయం కోసం ఎవరి వద్దకు వెళ్లాలో తెలియక ప్రజలు అల్లల్లాడిపోతున్నారు. ఇక గ్రామాలలో అభివృద్ధి పనులు జరగక, చెత్త ఎత్తే నాథుడే లేక గ్రామాలు కన్నీరు పెడుతున్నాయి. ఈ పాపం ఎవరిది%ఞా% ఎవరి స్వార్థాల కోసం గ్రామాలను దివాళా తీస్తున్నారు.



గత పాలనలో గ్రామానికి సర్పంచులు, వార్డు మెంబర్లు ఉంటూ గ్రామాలను కంటికి రెప్పలా చూసుకున్నారు. కానీ నేడు గ్రామాలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. గ్రామాలలో నీటి సమస్య, పారిశుధ్య సమస్య రాజ్యమేలుతున్నా ఎవరిని అడగాలో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామస్తులు బాధను దిగమింగుకుంటున్నారు.

- కల తప్పిన పండుగలు, ఉత్సవాలు..

గ్రామాల్లో సర్పంచులు లేక కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామాలలో పండుగలు, ఉత్సవాలు జరపాల్సి వచ్చినప్పుడు గ్రామ సర్పంచ్ గ్రామానికి పెద్దగా ముందు నిలబడి అన్ని తానేనంటూ ప్రజలకు సూచనలు చేస్తూ కార్యక్రమాలను దిగ్విజయం చేసేవాడు. కానీ ప్రస్తుతం సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు లేక గ్రామాలలోని పండుగలు, ఉత్సవాలు కల తప్పాయి.

నోటిఫికేషన్ పడింది కదా ఇక గ్రామాలకు సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు వస్తారులే అని మురిసిన గ్రామస్తులకు రిజర్వేషన్ అనే పిడుగు పడింది. కోర్టు తీర్పుతో ఎన్నికలు వాయిదా పడగా, దిక్కుతోచని స్థితిలోకి గ్రామాలు వెళ్లాయి. కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్య నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయని రాజకీయవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఎన్నికలు జరుపుతారా..? లేక గ్రామాలకు సర్పంచులు లేక చరిత్రలో నిలిచిపోతారా..? అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## కొండాపూర్ మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా నడిమింటి మమత రమేష్ - బహుజన సమాజ్ పార్టీ ప్రకటన

సత్యమేవ జయతే - కొండాపూర్ కొండాపూర్ : కొండాపూర్ మండలంలోని రాజకీయ వాతావరణం వేడెక్కింది. మండల పరిధిలోని 12 ఎంపీటీసీ స్థానాలు మరియు ఒక జెడ్పీటీసీ స్థానం కోసం బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. ఈ క్రమంలో కొండాపూర్ మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా నడిమింటి మమత %డ% రమేష్ దంపతులను బహుజన సమాజ్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనను బహుజన సమాజ్ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు నడిమింటి దావీదు గారు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.

నడిమింటి మమత %డ% రమేష్ గారిని జెడ్పీటీసీ అభ్యర్థులుగా ప్రకటించడం ద్వారా పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా పోటీ చేయబోతోందని దావీదు గారు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ు“బహుజన సమాజ్ పార్టీ ఎప్పుడూ బీసీ, ఎస్సీ, ఎస్టీ,



మైనారిటీ వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడగల అభ్యర్థులను పార్టీ ప్రజల్లోకి తీసుకువస్తుంది. కొండాపూర్ మండలంలో కూడా ప్రజలకు అంకితభావంతో పనిచేసే నేతలను ముందుకు తీసుకువస్తున్నాం” అని పేర్కొన్నారు. నడిమింటి మమత %డ% రమేష్ దంపతులు కూడా మాట్లాడుతూ ు“బీఎస్పీ ఇచ్చిన ఈ అవకాశం మా బాధ్యతను మరింత పెంచింది. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడం మా లక్ష్యం. కొండాపూర్ మండల ప్రజల ఆశలు నెరవేర్చడంలో ఎటువంటి రాజీ పడము” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల స్థాయి బీఎస్పీ నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు, మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీఎస్పీ జెండాలు, నినాదాలతో సమావేశ ప్రాంగణం సందడిగా మారింది.

## రాజ్యాంగ సవరణతో మాత్రమే బీసీ రిజర్వేషన్లు చేపట్టాలి: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..బీసీ రిజర్వేషన్లు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండాలంటే రాజ్యాంగబద్ధంగానే అమలు జరగాలి. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం సంపూర్ణంగా సహకరించిన బి ఆర్ ఎస్ పార్టీ.... ఎన్నికలకు రాజ్యాంగబద్ధంగా వెళ్లాలని ముందు నుంచి ప్రభుత్వాన్ని కోరుతూనే వచ్చింది.

బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నిసార్లు కోరిన ఆ విషయాన్ని పెడచెవిన పెట్టిన కాంగ్రెస్ పార్టీ చెల్లదని తెలిసిన ప్రజలను మభ్య పెట్టేందుకు జీవో ద్వారా ముందుకెళ్లింది.

ఆర్డినెన్స్‌లు, జీవోల ద్వారా వచ్చే రిజర్వేషన్ల వల్ల అనేక న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఇప్పటికి కూడా రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల అమలు ప్రయత్నం పక్కనపెట్టి, హై కోర్టు ఇచ్చిన స్టే పై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే మరింత కాలయాపన చేయడం తప్ప దాని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరపక ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడగా, ఎన్నికల విషయంలో ఇంకా జాప్యం జరిగితే గ్రామాలు మరింత నష్టపోవాల్సి ఉంటుంది..

## నలుగురు పిల్లలతో సహా తల్లి బలవన్మరణం- కుళ్లిపోయిన స్థితిలో మృతదేహాలు!

తల్లి తన పిల్లలకు విషం ఇచ్చి, ఆపై ఆమె కూడా బలవన్మరణానికి పాల్పడిన విషాదకర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్‌లో ఈ ఘటన జరిగి చాలా రోజులు కావస్తుండడంతో మృతదేహాలు కుళ్లిపోయాయి. దీంతో పెర్ఫ్యూమ్స్ ఉపయోగించి లోనికి ప్రవేశించాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు."కిరణ్ అలియాస్ పింకీ చౌదరి అనే మహిళ 2019లో మొదటి భర్తతో విడాకులు తీసుకొని ఒంటరిగా జీవనం సాగిస్తోంది. అయితే అప్పటికే ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొంతకాలానికి ఆమె మరోవివాహం చేసుకోగా మరో ఇద్దరు సంతానం కలిగారు. అయితే ఆ మహిళ తన నలుగురి పిల్లలతో కలిసి అనిరుధ్ రెసిడెన్సీలోని తమ ఫ్లాట్‌లో విషం సేవించి బలవన్మరణానికి పాల్పడింది" అని పోలీసులు తెలిపారు. ఈ ఘటన చాలా రోజుల క్రితం జరిగి ఉంటుందని, మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో గుర్తించామని పోలీసులు తెలిపారు.

చాలా రోజులుగా మూసి ఉన్న ఫ్లాట్‌లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా నలుగురు పిల్లలు, ఆ మహిళ మృతదేహాలు నేలపై పడి ఉండటాన్ని గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. పరిస్థితి చాలా భయంకరంగా, లోపలికి ప్రవేశించడం కూడా చాలా కష్టంగా మారిందని తెలిపారు. దుర్వాసనను తగ్గించడానికి ధూపం కర్రలు, పెర్ఫ్యూమ్‌ను ఉపయోగించామన్నారు. అయితే బలవన్మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు. ఘటన స్థలి నుంచి ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించామన్నారు. మృతురాలి ఫ్లాట్ దాదాపు వారం రోజులుగా మూసివేసి ఉందని, చాలా రోజులుగా ఆ కుటుంబ సభ్యులు ఎవరూ బయట కనిపించలేదని స్థానికులు తెలిపారన్నారు. అయితే పోస్ట్‌మార్టం నివేదిక తర్వాత మాత్రమే మరణానికి కచ్చితమైన సమయం, కారణాలు స్పష్టంగా తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు.

తన భార్య ప్రియుడితో కలిసి వెళ్లిపోవడంతో మనస్థాపం చెందిన ఓ వ్యక్తి తన ముగ్గురు పిల్లలను చంపి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఈ ఘటన తమిళనాడులో జరిగింది.

"తంజావూరు జిల్లా మదుక్కూరు సమీపంలోని గోపాలసముద్రం గ్రామానికి చెందిన వినోద్ కుమార్ (38) ఫొటోగ్రాఫర్‌గా, డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య నిత్య(35), ఓవియా(12), కీర్తి(8), ఈశ్వరన్(5) అనే ముగ్గురు పిల్లలున్నారు. అయితే తిరువరూర్ జిల్లా మన్నార్గుడికి చెందిన వ్యక్తితో నిత్యకు సోషల్ మీడియా ద్వారా పరిచయం ఏర్పడింది. దీంతో ఆమె ఆరు నెలల క్రితం తన భర్త, పిల్లల్ని విడిచిపెట్టి ప్రియుడితో వెళ్లిపోయింది. అయితే భార్య నుంచి దూరంగా ఉండలేని వినోద్ కొద్దిరోజుల క్రితం తనతో వచ్చేయమని భార్యను కోరాడు. దానికి ఆమె నిరాకరించడంతో మనస్థాపానికి గురయ్యాడు.ఈ నేపథ్యంలో భార్యపై కోపంతో శుక్రవారం సాయంత్రం పిల్లలు తింటుండగా ముగ్గురు పిల్లల గొంతుకోశాడు వినోద్. తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతూ చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం ముగ్గురు పిల్లలను తానే చంపినట్లు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో పోలీసుల అతడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది" అని పోలీసులు తెలిపారు.

## రంగంలోకి భోజ్‌పురీ సింగర్స్- అసెంబ్లీ ఎన్నికల్లో జానపద హంగులు! ఎవరు గెలుస్తారో?

బిహార్ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే భోజ్‌పురీ పాటలు ఎప్పటినుంచో ప్రజల్లో విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి. ఇప్పుడు అదే జానపద రంగు రాజకీయ రంగస్థలంపై పడబోతోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అనేకమంది ప్రముఖ భోజ్‌పురీ గాయనీ గాయకులు పోటీకి సిద్ధమవుతుండటంతో ఎన్నికల వేడి మరింత పెరిగింది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు వీరిని తమ బరిలోకి దింపేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నాయి.ప్రముఖ భోజ్‌పురీ జానపద గాయని మైథిలీ ఠాకూర్ (25) బీజేపీ తరఫున పోటీకి సిద్ధమవుతున్నట్లు ఇప్పటికే వెల్లడించారు. పార్టీ నేతలు వినోద్ తావ్డే, కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్‌లతో భేటీ అయిన ఆమె, "ఇది నా జీవితంలో కొత్త దశ ప్రజల కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్న" అని చెప్పారు. మరోవైపు గాయని శిల్పి రాజ్ కూడా రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) నేత చిరాగ్ పాసవాన్‌ను కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ కూడా భోజ్‌పురీ రంగానికి ప్రాధాన్యం ఇస్తోంది. గాయకుడు రితేశ్ రంజన్ పాండేను కర్గహర్ నుంచి అభ్యర్థిగా ప్రకటించింది. "ఈ నేల నా ఊరు, ప్రజల మద్దతు నాతోనే ఉంటుంది" అని రితేశ్ నమ్మకంగా తెలిపారు. మరో ప్రముఖ గాయకుడు అలోక్ కుమార్ కూడా జన్ సురాజ్‌లో చేరారు. అయితే, ఆయన పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. పార్టీ ఆదేశిస్తే మాత్రం పోటీ చేసే విషయాన్ని పునరాలోచిస్తానని అన్నారు.భోజ్‌పురీ సూపర్‌స్టార్ పవన్ సింగ్ గత లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. ఈసారి బీజేపీ తరఫున బరిలో ఉంటారని వార్తలు వచ్చాయి. బీజేపీ అగ్రనేత అమిత్ షా, ఆర్ఎల్ఎం అధినేత ఉపేంద్ర కుష్వాహాతో భేటీ కావడంతో ఈ ఊహాగానాలు బలపడ్డాయి. కానీ తాజాగా (అక్టోబర్ 11న) ఆయన ఎన్నికలకు దూరంగా ఉండబోతున్నట్లు ప్రకటించారు. ఆశ్చర్యకరంగా, ఆయన భార్య జ్యోతి సింగ్ ు ప్రశాంత్ కిశోర్‌ను కలిసిన మరుసటి రోజే ఈ ప్రకటన రావడం చర్చనీయాంశంగా మారింది.

# 50 శాతంతో ఓకే!

- 'స్థానిక' పోరుపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు సూచన
- ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 9, 41, 42 నిలిపివేత
- సర్కార్ ఉత్తర్వులు సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించడానికి వీలులేదు
- పూర్తి స్థాయిలో మెరిట్స్‌లోకి ఇప్పుడే వెళ్లడం లేదన్న న్యాయస్థానం
- పెంచిన 17% సీట్లను ఓపెన్ కేటగిరీగా పేర్కొని ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచన
- శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీ విడుదల

సత్యమేవ జయతే సంగారెడ్డి: బీసీ రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని హైకోర్టు సీజే ధర్మాసనం నిలిపివేసింది. దీంతో పాటు మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం%-%2018లో రిజర్వేషన్లను మారుస్తూ సెప్టెంబర్ 26న జారీ చేసిన జీవో నంబర్ 41, 42పై కూడా స్టే విధించింది. ప్రస్తుతానికి తాము పూర్తిస్థాయిలో మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని తెలిపింది.వికాస్ కిషన్‌రావ్ గవాలీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని నిర్దేశించిందని, దీన్ని పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోలను ఈ కోర్టు నిలిపివేసినందున, రాష్ట్ర ఎన్నికల సంఘం పెంచిన 17 శాతం సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవచ్చని తేల్చిచెప్పింది. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీని విడుదల చేసింది.

ఓపెన్ కేటగిరీగా నోటిఫై చేయండి..

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రక్రియలో జోక్యం చేసుకోవద్దన్న వాదనలు తమ ముందుకు వచ్చాయని.. వాదనలు ప్రాథమిక దశలోనే ఉన్నందున.. గతంలో రాహుల్ రమేశ్‌వాఘ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆధారపడుతున్నామని చెప్పింది. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం ట్రిపుల్ టెస్ట్‌ను పాటించపోతే, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసే పరిస్థితి లేకుండా, పెంచిన దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి ఎన్నికలు నిర్వహించాలని ఈసీకి సూచించింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవాలని, స్థానిక ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని ఈ కోర్టు భావించడం లేదని చెప్పింది. రిజర్వేషన్ల పెంపు జీవోను నిలిపివేసినందున ఆ మేరకు మార్పు మాత్రమే సూచిస్తున్నామని స్పష్టం చేసింది.

# రైల్వే ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్-

తీర్థయాత్రలకు, పర్యటక ప్రాంతాలకు వెళ్లాలనుకునేవారికి, సాధారణ రైలు ప్రయాణికులకి బ్యాడ్ న్యూస్. ఝాన్సీ డివిజన్‌తో సహా వివిధ ప్రదేశాలను సందర్శించడానికి అడ్వాన్స్‌డ్ కన్ఫర్మ్ రైలు టికెట్లను బుక్ చేసుకున్న ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలను పునర్ సమీక్షించుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే వివిధ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్ల 300కి పైగా ట్రిప్పులు రద్దు అవ్వనున్నాయి. మరికొన్ని రైళ్లను దారిమళ్లించనున్నారు. భద్రతా అప్‌గ్రేడ్ పనులను ప్రారంభించడంతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

'అభివృద్ధి పనుల వల్ల రైలు ట్రిప్పులు రద్దు'

300కి పైగా రైలు ట్రిప్పులు రద్దవ్వడంపై నార్త్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శశికాంత్ త్రిపాఠి స్పందించారు. సురక్షితమైన రైలు కార్యకలాపాల కోసం రైల్వే స్టేషన్లలో బ్యాలస్ట్ లేని ట్రాక్‌లను తిరిగి అభివృద్ధి చేస్తామని చెప్పారు. "సాంప్రదాయ ట్రాక్‌లలో, ట్రాక్‌ల కింద నీరు పేరుకుపోతుంది. ఈ నీరు కొంతకాలం తర్వాత బేస్‌ను బలహీనపరుస్తుంది. అయితే ట్రాక్‌ల కింద నీరు నిల్వ ఉండకుండా బ్యాలస్ట్‌లేని ట్రాక్‌లను డెవలప్ చేస్తాం. అలా చేయడం వల్ల వర్షం లేదా ఇతర కారణాల వల్ల ట్రాక్ పైకి వచ్చే నీరు డ్రైనేజీ ద్వారా బయటకు పోతుంది" అని త్రిపాఠి వెల్లడించారు.

నవంబర్ 25- జనవరి 8 వరకు పనులు!

ఈ ఏడాది నవంబర్ 25- జనవరి 8 వరకు బ్యాలస్ట్ లేని ట్రాక్ పనులు జరగనున్నాయి. అంతవరకు కొన్ని రైలు ట్రిప్పులు పాక్షికంగా రద్దవ్వనున్నాయి. మరికొన్నింటిని దారిమళ్లించనున్నారు. అయితే రైలు ట్రిప్పుల రద్దుపై దిల్లీకి చెందిన ప్రయాణికుడు మధుసూదన్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. రైలు ప్రయాణీకుల కోసం కొన్ని ఆధునిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అయితే రైల్వే ఒక ప్రధాన విభాగంలో అనేక రైలు ట్రిప్పులను రద్దు చేయడం, దారి మళ్లించడం తనకు కోపం తెప్పించిందన్నారు. విమాన ప్రయాణ ఖర్చులను భరించలేని దిగువ మధ్యతరగతి, పేద ప్రయాణికులు ఎటువంటి అసౌకర్యాన్ని ఎదుర్కోకుండా వారికి ఉపశమనం కలిగేలా అధికారులు సరైన ప్రణాళికను రూపొందించాలని కోరారు. మరోవైపు, సురక్షితమైన రైలు ప్రయాణం కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్‌లను అభివృద్ధి చేస్తున్నాయనేది వాస్తవమైతే, అది మంచి చర్యేనని మరో ప్రయాణికుడు లోచన్ సింగ్ కొనియాడారు. ప్రయాణీకుల రద్దీ తక్కువగా ఉన్నప్పుడు అధికారులు ఇలాంటి పనులను చేసుకోవాలని సూచించారు.

రద్దైన రైళ్లు ఇవే వివరాలు!

రైలు నెంబరు (11901) వీరాంగన లక్ష్మీబాయి ఝాన్సీ - ఆగ్రా కాంట్‌కు రోజువారీ నడిచే రైలు నవంబర్ 26- జనవరి 9 వరకు రద్దైంది.

రైలు నెంబరు (11902) ఆగ్రా కాంట్- వీరంగన లక్ష్మీబాయి ఝాన్సీ (రోజువారీ) నవంబర్ 25-జనవరి 8 వరకు రద్దు



రైలు నెంబరు (11903) వీరంగన లక్ష్మీబాయి ఝాన్సీ - ఇటావా (రోజువారీ) నవంబర్ 25- జనవరి 8 వరకు రద్దు.

రైలు నెంబరు (11904) ఇటావా-వీరంగన లక్ష్మీబాయి ఝాన్సీ (రోజువారీ) నవంబర్ 26- జనవరి 9 వరకు రద్దు.

రైలు నెంబరు (64616) వీరాంగన లక్ష్మీబాయి ఝాన్సీ-లలిత్ పూర్ %వీజువీఖ% (రోజువారీ) నవంబర్ 25- జనవరి 8 వరకు రద్దు.

రైలు నెంబరు (64615) లలిత్ పూర్-వీరంగన లక్ష్మీబాయి ఝాన్సీ %వీజువీఖ% (రోజువారీ) నవంబర్ 25- జనవరి 8 వరకు రద్దు.

రైలు నెంబరు (64618) లలిత్ పూర్-బినా (రోజువారీ) నవంబర్ 25- జనవరి 8 వరకు రద్దు.

రైలు నెంబరు (64617) బినా-లలిత్ పుం(రోజువారీ) నవంబర్ 25- జనవరి 8 వరకు రద్దు.

రైలు నెంబరు (07075) హైదరాబాద్-గోరఖ్ పూర్ (వీక్లీ ఒకసారి (శుక్రవారం)) నవంబర్ 28- జనవరి 2 వరకు రద్దు.

రైలు నెంబరు (07076) గోరఖ్ పూర్-హైదరాబాద్ (వీక్లీ ఒకసారి (ఆదివారం)) నవంబర్ 30- జనవరి 4 వరకు రద్దు. ఈ రైళ్లు సహా మరికొన్ని రద్దయ్యాయి.

పెరిగిన విమాన టికెట్ల ధరలు!

పండుగ సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రయాగరాజ్- బెంగళూరు మధ్య విమాన సేవలను విస్తరించారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ తన శీతాకాల షెడ్యూల్‌లో ఈ మార్గంలో విమానాల సంఖ్యను నాలుగు నుంచి ఆరుకు పెంచింది. ఈ సర్వీసులు ఆదివారం నుంచి శుక్రవారం వరకు ఉంటాయి. శనివారం విమానాలు ఉండవు. కొత్త షెడ్యూల్ అక్టోబర్ 26 నుంచి అమలులోకి రానుంది, మరోవైపు, దీపావళి పండగ నేపథ్యంలో విమాన టికెట్ ధరలు భారీగా పెరిగాయి. ప్రయాగరాజ్ నుంచి బెంగళూరుకు విమానంలో ప్రయాణించాలంటే రూ.17,000 ఖర్చు చేయాలి.

సాధారణ రోజుల్లో ప్రయాగ్ రాజ్ నుంచి బెంగళూరుకు విమాన టికెట్ ధర దాదాపు రూ.7,000. పండుగ సీజన్ నేపథ్యంలో అది రూ.17,000కి పెరిగింది. అలాగే ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో విమానయాన సంస్థల వెబ్ సైట్లలో బుకింగ్ సమయంలో పరిమిత సీట్లు చూపిస్తున్నాయి. దీనివల్ల ఛార్జీలు మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రయాగరాజ్ నుంచి బెంగళూరుకు వెళ్లే విమానం శనివారం మినహా ప్రతిరోజు మధ్యాహ్నం 12:55కి బయలుదేరుతుంది. మధ్యాహ్నం 3:40కి బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణ విమానం ఉదయం 9:35కి బెంగళూరులో బయలుదేరి మధ్యాహ్నం 12:15కి ప్రయాగరాజ్ చేరుకుంటుంది.

పండగ సీజన్‌లో డిమాండ్ పెరగడంతో విమానయాన సంస్థలు తమ సేవలను పెంచాయని ప్రయాగ్ రాజ్ విమానాశ్రయ అథారిటీ డైరెక్టర్ ముకేశ్ చంద్ర ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. ఇది ప్యాసెంజర్లకు మరిన్ని ప్రయాణ ఆప్షన్లను అందిస్తుందన్నారు. అయితే టికెట్ ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉంటాయని తెలిపారు. ప్రయాగ్ రాజ్ విమానాశ్రయం ప్రస్తుతం దిల్లీ, ముంబయి, పుణె, భోపాల్, ఇండోర్, బెంగళూరులకు విమానాలను నడుపుతోందని స్పష్టం చేశారు.

# ఐపీఎస్ బలవన్మరణం కేసు- కుటుంబ సభ్యుల సమ్మతి లేకుండా బలవంతంగా పోస్టుమార్టం!

### ఐపీఎస్ బలవన్మరణం కేసు- రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బదిలీ- కొత్త ఎస్పీగా సురేంద్ర భౌరియా నియామకం

హరియాణా సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణం కేసులో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఆయన సూసైడ్ చేసుకుని ఐదు రోజులు అయినప్పటికీ పోస్టుమార్టంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. శనివారం ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సెక్టార్ 16 ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పీజీఐకు తరలించారు. అయితే తమ ఇష్టానికి విరుద్ధంగా మృతదేహాన్ని బలవంతంగా పోస్టుమార్టం కోసం తీసుకెళ్లారని, బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. మరోవైపు కుటుంబ సభ్యుల అనుమతితోనే పోస్టుమార్టం జరుగుతుందని చండీఘడ్ డీజీపీ అన్నారు.ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ సోదరుడు, ఐఏఎస్ అధికారి అమనీత్ పి.కుమార్‌ల సోదరుడైన అమిత్ రతన్ (ఆప్ ఎమ్మెల్యే) పోస్టుమార్టం విషయంలో తీవ్ర ఆరోపణలు చేశారు."కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా, బలవంతంగా తమ సోదరుడి మృతదేహాన్ని పీజీఐకి తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించారు. ఏడీజీపీ స్థాయి అధికారి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇప్పటికి 5 రోజులు అయ్యింది. కానీ మాకు న్యాయం జరగలేదు" అని అమిత్ రతన్ ఆరోపించారు.మరోవైపు ఈ ఆరోపణలను చండీఘడ్ డీజీపీ ఖండించారు. "కుటుంబ సభ్యుల సమ్మతితోనే పోస్టుమార్టం జరుగుతుంది. వారి సమ్మతిని మేము అడిగాం. పీజీఐలో వైద్యుల బోర్డు ఏర్పాటు చేశాం. పోస్టుమార్టంకు సంబంధించిన వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీ కూడా ఉంటుంది" అని ఆయన అన్నారు.ఐపీఎస్ బలవన్మరణం కేసు హరియాణాలో రాజకీయ దుమారం రేపుతోంది. ముఖ్యంగా హరియాణా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శల దాడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను తొలగించి, ఆయన స్థానంలో ఐపీఎస్ సురేంద్ర భౌరియాను నియమించారు.%కాంగ్రెస్ నేత రణదీప్ సుర్జేవాలా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "కుటుంబ సభ్యులు సమ్మతి లేకుండా పూరన్ కుమార్ మృతదేహాన్ని సెక్టార్ 16 ఆసుపత్రి నుంచి తరలించడం అమానుషం. ఆయన కుమార్తెలకు, తండ్రిని చివరి చూపు చూసుకోవడానికి కూడా అనుమతించడం లేదు. హరియాణాలో ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి కుటుంబానికి కూడా న్యాయం జరగకపోతే, సామాన్యులకు ఏ విధంగా న్యాయం జరుగుతుంది?" అని ఆయన ప్రశ్నించారు.ఐపీఎస్ అధికారి బలవన్మరణం కేసుపై బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ ముఖ్యమంత్రి మాయావతి ఎక్స్ వేదికగా స్పందించారు. "హరియాణాలో ఐజీ ర్యాంక్‌లో సీనియర్ పోలీసు అధికారి వై.పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన భార్య హరియాణాకు చెందిన ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిణి. కానీ వారు కుల వివక్ష, వేధింపులకు గురికావడం దేశం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ముఖ్యంగా దళిత, బహుజన వర్గాల ప్రజలు చాలా కలత చెందారు" అని ఆమె అన్నారు.

ఎఫ్ఐఆర్ ప్రకారం, ఐపీఎస్ పురాన్ కుమార్ తన వేతన చెల్లింపుల కోసం ప్రశ్నించగా, ఉన్నతాధికారులు వేధించడంతో పాటు వాటిని నిలిపివేశారు. ఏడీజీపీ సంజ్ కుమార్, ఐజీపీ పంకజ్ నైన్, కళా రామచంద్రన్, సందీప్ కిర్వార్, సిబాష్ కవిరాజ్, మనోజ్ యాదవ్, పీకే అగర్వాల్ సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులపై కేసు నమోదు చేశారు. వీరితో పాటు మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులైన టీవీఎస్ ప్రసాద్, రాజీవ్ ఆరోరా పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. పూరన్ కుమార్ తన తండ్రి అంతిమ సంస్కారాలకు సెలవులు అడిగినా ఇవ్వకుండా వీరంతా అడ్డుకున్నారని అందులో పేర్కొన్నారు.

మరోవైపు సీనియర్ ఐపీఎస్ పూరన్ కుమార్ బలవన్మరణంపై ఆయన భార్య, ఐఏఎస్ అధికారిణి అమ్నీత్ పీ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయన బలవన్మరణానికి ఉన్నతాధికారుల వేధింపులే కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీకి అమ్నీత్ లేఖ రాశారు. 8 పేజీల్లో సూసైడ్ నోట్ లభించినా, ఫిర్యాదు చేసినా ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని పేర్కొన్నారు. పూరన్ సూసైడ్ నోట్‌లో ఉన్నతాధికారుల వేధింపులు, అవమానాల గురించి పేర్కొన్నప్పటికీ వాటిని చండీగఢ్ పోలీసులు విస్మరించారని ఆరోపించారు.

# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం

**జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంత%ాా%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం.కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే.అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే.**



'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడవాళ్లకు ఒళ్లంతా ముళ్లుండే రోజు ఎప్పుడొస్తుందా' అని చూడాల్సి వస్తుందని కరాకండిగా చెప్పారీ కవయిత్రి. 'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్కులుంటారు. పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.

'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం) అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది.

ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు.ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో ! 'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత ఇలా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది. 'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి.

ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యం ప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గిన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి.

ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు. ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి.


స్త్రీవాదమంటే పురుషద్వేషం కాదు, మగువ మనసు వేదనలు, జీవిత విషాదాలు అంతే! పురుషులు ఉన్నతులు, స్త్రీలు అల్పులు అని చూసేవాళ్ల కోసమే ఈ కవిత్వం. 'వందల మగాళ్ళ మధ్య తిరిగొచ్చిందానివి / అన్నమాటకు చెత్తలో చేరిన పాత టికెట్‌లా / నాకు నేనే కృశించి పోతా' (లేడీ కండక్టర్) అనే కవిత కదిలిస్తుంది. పురుషులు ఎక్కడినుంచి వచ్చారు? స్త్రీలు కంటేనే కదా!

'అమ్మకడుపులో/ ఉమ్మనీటిలో / రక్షణ లేని హత్యల్లో/ బతికి మిగలడమే అగ్నిపరీక్ష' (ప్రసవమెప్పుడో) అంటూ ఓ కవయిత్రి భ్రూణహత్యలపై రాసినా, 'గర్భసంచిలో భూగోళాన్ని మోస్తూ/ జన్మనిచ్చిన ప్రతి జీవికీ / క్షీరధారలు పంచుతూ/ చలనం లేని ధరిత్రిలా/ ఆమె/ అక్కడే ఉంటుంది' (చిత్రం) అంటూ ఈ సమస్త మానవాళి పుట్టుకకు కారణభూతురాలైన స్త్రీని సకల ప్రాణికోటికి నెలవైన భూమితో పోలుస్తూ రాస్తారో కవయిత్రి.

భర్తను కోల్పోయిన ఒంటరి స్త్రీలను ఎన్ని అవమానాలకు గురి చేస్తుందో ఈ సమాజం! 'అంతఃపుర కారాగారాలు/ బాధ్యతల పేరిట బందీలం / సంప్రదాయాల కొలిమిలో ఇంధనాలం' (సిద్ధార్థ). ఒంటరి మహిళలంటే చులకన! వితంతువులంటే విసుగు. అందం గా ఉన్నా కష్టమే, అందంగా లేకు న్నా కష్టమే! 'దగాపడ్డావు', 'నేనెట్లా అపవిత్రురాలినయ్యాను', 'జర జాడ చెప్పుంగ్రి','అవును మౌనాన్నే మాట్లాడుతున్నా' వంటి కవితలు స్త్రీల దుస్థితిని వివరిస్తాయి. 'జీవితం అత్యంత ప్రియమైంది/ దాన్ని నక్షత్రాలతో అలంకరించుకోవాలని చెప్పాం/ ఇప్పుడు ఆ అమ్మాయి దగ్గర / గాయపడ్డ జ్ఞాపకాలేమీ లేవు' (టచ్ మి నాట్) అంటూ అఘాయిత్యం చేయబడ్డ స్త్రీలకు ధైర్యం చెప్పడం చూడవచ్చు. 'పసి కిరణాలను కాల్చే / సుడిగుండాల్ని/ తెగనరికే/ రుతుగీతాలను నేర్పిస్తాను/ పిశాచ హేలల్ని ఉసిగొల్పే / వాడి ద్వంద్వ వైఖరుల్ని పసిగట్టే నిఘా నేత్రాన్నవుతాను' (దగ్ధహృది) అంటూ ఎప్పటికప్పుడు దూరదృష్టితో 'జాగ్రత్త' అనే నేత్రంతో ఉండాలని చెప్తుందీ కవయిత్రి. 'ఇక ప్రతి ఆడపిల్లనీ / లేడిపిల్లలా కాక / వేటకత్తిలా పెంచే రోజొస్తుంది/ జాగ్రత్త / మేం కనకపోతే మీరెక్కడ?' (యుద్ధం మాకు కొత్తకాదు) అంటూ మరో కవయిత్రి ఎలుగెత్తుతుంది.

ఈ సంఘటిత సంకలనానికి 'ఉరుముతున్న ఆకాశాలు' అంటూ ముందుమాటగా కొల్లాపురం విమల శక్తివంతమైన వాక్యాలు రాశారు. 'సంఘటిత యుద్ధ సంసిద్ధత' అంటూ కాత్యాయనీ విద్మహే వివరణాత్మక వ్యాసం రాశారు. 'స్త్రీవాదం.. వాదాలేవైనా.. న్యాయం కోసం చేస్తే పోరాటాలే' అనే శీర్షికతో ఝాన్సీ కేవీ కుమారి రాసిన పీఠిక స్త్రీవాద సాహిత్య ఆవశ్యకతను తెలుపుతుంది. 'విస్మరణను ఛేదించే ప్రయత్నం' అంటూ.. స్త్రీవాద కవిత్వాన్ని గుచ్చిన మాల ఇదని ఈ సంకలన కర్త జ్వలిత చెప్పారు. అక్షర సత్యం. అనాదిగా సకల వివక్షలకు గురవుతున్న స్త్రీ జాతికి, వారి తరపున బాధ్యతతో ఐక్యంగా కలాలు పట్టిన 115 మంది కవయిత్రులకు ఈ సంఘటిత అంకితం అని సంపాదకురాలు వినమ్రంగా ప్రకటించడమూ న్యాయసమ్మతంగా ఉన్నది. తాను నడిచిన నేలపై అడుగుల ఆనవాళ్లను చెరిపేసే శక్తులుంటాయి. అది పసిగట్టాలి. హృదయపేటిక పీఠంపైన కూర్చున్న బాధల తుట్టెను కదిలించడమే స్త్రీవాద కవిత్వం పని. ఈ పని చేసిన కవిత్వాన్నంతా ప్రోది చేసి 300 పేజీల 'సంఘటిత' కవితా సంకలనాన్ని అందించిన జ్వలితకు అభినందనలు.!

## ఒక స్వప్నం తర్వాత ఊరు మళ్ళా ముచ్చటయ్యింది సాయంత్రం పశు ధూళితో సాంబ్రాణి వేసిన దేవాలయమయ్యింది



ఒక స్వప్నం తర్వాత
ఊరు మళ్ళా ముచ్చటయ్యింది
సాయంత్రం పశు ధూళితో
సాంబ్రాణి వేసిన దేవాలయమయ్యింది
పొక్కిలైన వాకిల్లు అత్తరు బుడ్డీలై
జానపద సంగీతంలో గజ్జెల మోతయ్యింది
అధికారాన్ని కాక నీళ్లను నమ్ముకున్న వారి
పాలనలో ఎండిన నేలల్లో తడిజాడల పలకరింత
నిండిన చెరువులతో ఊరంతా పులకరింత..
దోబూచులాడిన దొంగాటకు ఇక తెర పడినట్టే
ఈ రోజు నా నేల మీద పొర్లాడిన గోదారి
ఇక తెలంగాణ దారుల వెంట పచ్చని గాలై
కమ్ముకుంటుంది
ఎండిన నేలను, ఎగిరే దుమ్మును
తన తడి స్పర్శతో తైల్లె హత్తుకుంటుంది
పంటల మీద పక్షుల జోరు
పిల్ల బాటన కైకిలి సందడి
బండి గిర్రలు, నాగలి కర్రులు
ఎద్దుల గిట్టలు, పెద్ద గుమ్ములు
ఇప్పుడు మళ్లీ మొలకెత్తే పాత గుర్తులు
తెలంగాణ కొప్పులో కాళేశ్వరం
నీటికి నడక నేర్పిన మహోజ్వల ఘట్టం
ఎండిన స్తన్యం
ఎండమావులు ఇక చరిత్రే
ఇక నేల నేలంత నీటి ఊట
నేటి కొత్త నీటితో రేపటి
బోనం తలంటుకుంటది
తంగేడు పూవు తనువారా ఆటాడుకుంటది
వాడవాడంత డప్పుల దరువు
కాళ్ల గజ్జెలకు కొత్త నెలవు
నీరు ఎత్తు నెరుగు
తెలంగాణ పంటై వెలుగు

## ఎప్పుడొస్తుందో...??



మట్టి గోడల చాటున ఒట్టి మనుషులు
వానకి తడిచి ఎండకు ఎండి
గాలికి తుళ్ళి చలికి వణికి
అర్ధ ఆకలితో, అర్ధ నిద్రలతో
రోజులు గడుస్తున్నా
చలనం లేని జీవితాలు
నిత్యం సాగుతున్న ప్రయాణాలు
నిత్యం ఆగుతున్న ప్రాణాలు
ఆ..ఆగిన ప్రాణాలకు
ప్రాణం ఎప్పుడొస్తుందో..?
ఊరు పేరు లేని
పల్లె గుడిసెల చాటున
ఎక్కడో దూరంగా
మూలుగుతున్న శబ్దాలు
అన్నార్తుల ఆర్తనాదాలు
బోరుమని విలపిస్తున్న రోదనలు
ఒక్క పూటకోసం
ఒక్క బతుకు కోసం
బతక లేక బతుకుతున్న బతుకులు
కాలగర్భంలో కలిసిపోతు
ఎన్ని జీవితాలు కరిగిపోతున్నాయి
ఆ కరిగిన జీవితాల్లో
వెలుగు ఎప్పుడొస్తుందో..?
మొండి మనసుతో దష్ట చిత్తంతో
క్రూర మృగాలులా మారి
లేలేత చిరు మొగ్గలును
మూర?పు బుద్ధితో
చిత్ర విచిత్రమైన ఆకృత్యాలతో
మారణహోమం సృష్టిస్తుంటే
మనిషిలో మానవత్వం మరణిస్తుంది
మానవత్వం ప్రజ్వలించే క్షణం
ఎప్పుడొస్తుందో..?
కార్మికుల కష్టాన్ని శ్రామికుల శ్రమని
నిరుద్యోగుల జీవితము
తాకట్టు పెట్టుకొని
పెట్టుబడి దారులు
బతుకు సాగిస్తున్నారు
ఆ దోపిడీదారుల జీవితాలు
భస్మాసురుని చేతుల్లో
భస్మం అయ్యేరోజు
ఎప్పుడొస్తుందో..?
ఐదేళ్లకొక్కసారి
వేషాలు వేసుకొని, ఊరూరా తిరిగి
పూట పూట కొత్త కొత్త మాటలతో
కొత్త ఆశలు పుట్టిస్తూ
పురిటిలోనే ఆశలు చంపేస్తు
రాజ్యమేలుతున్న నాయకుల
రాక్షస పాలన నిప్పుల్లో కలిసిపోయి
మనిషిని బతికించే రాజ్యం
ఎప్పుడొస్తుందో..?

## ముమ్మాటికీ ఎత్తుగడే!



మాకు భావోద్వేగం ఎక్కువ
ద్రవ్యం మా ఇంట లేనందున
బంధాల భావాలు
మా నరనరాన
హక్కుల కోసం
మా బతుకుల కోసం
కాగడాలై మండేది మేం
ఏ ఉద్యమమైనా
ఏ పోరాటమైనా
ఏ రాస్తారోకోనైనా
ముందువరుసలో మేం!
తూటా దిగినా
లాఠీ విరిగినా
థర్డ్ డిగ్రీ ప్రయోగమైనా
ఎన్ కౌంటర్ అయినా
ఆవేశంలో ఆత్మహత్యైనా
పోయేది మా ప్రాణాలే!
మా శవాల మీద
పేలాలు ఏరుకుంటూ
రాజ్యాన్ని ఏలేది మీరూ!!
మా తల్లిదండ్రులకో దుశ్శాలువ
తరాల సరిపోయే సంపద మీ వాకిట
మా పేరు మీద ఓ స్మారకం
రాజ్యమే నిర్మాణం ఓ కొత్త ఒరవడి
డబ్బులు మావే
దరువులూ మావే
రాజ్యంలో భాగస్వామ్యం మేమెరుగం
మేం కానరాం
ఏనాడో ఒకనాడు
ఉప్పెనై విరుచుకుపడక మానదులే!
మేం నిర్మించుకుంటేనే
అది యాది
మీరు నిర్మిస్తే
అది ముమ్మాటికీ ఎత్తుగడే!

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందర్భరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.


# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందు లోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. ‘ఆంధ్రజ్యోతి’తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం ‘వయనాడ్’ అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటీ, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.


**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హొటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.



# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ‘సంతసాన్ని’ కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిండా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో
# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం


**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటీష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్‌ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్దుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.

ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.



మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.


సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నఅతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబలైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్నీ, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ళ పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



'భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది' అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

'ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చోనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం'
('ఉరితాడు' ఖండిక నుంచి)

అంటూ ఉరితాడ్కె మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ొా%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కెన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

'చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేవ్రాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది'
('చాలా ఒకట్లుండేవి' ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేవ్రాలు%ొా% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కెన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహికై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.

# సరి కొత్త రకం సీతాఫలంతో మంచి లాభాలు..





సీతాఫలం పండ్లు అందరికి బాగా తెలిసిన పండు. ఈ పండ్లు ఎక్కువగా గుట్ట ప్రాంతాల్లో , కొండల్లో, రోడ్ల పక్కన , పొలం గట్లలో ఉండేవి. ఈ పండ్లు కేవలం చలికాలంలో మాత్రమే వస్తాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ వచ్చాక ఈ చెట్లు పెద్దగా కనిపించడం లేదు. ఈ పంట ద్వారా కూడా ప్రస్తుతం రైతులకి మంచి లాభాలు వస్తున్నాయి. సీతాఫలం పండ్ల చెట్లల్లో రెండు కొత్త రకాలు ఉన్నాయి. ఈ రకాలని గ్రాఫ్టింగ్ ద్వారా తయారు చేశారు. ఈ రెండు రకాలని బాలానగర్, సూపర్ గోల్డ్ అని పిలుస్తున్నారు. బాలానగర్ వెరైటీ మొక్కలో చిన్న చిన్న ఆకులు ఉంటాయి. ఈ మొక్క గ్రాఫ్టింగ్ పద్ధతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కని నాటిన రెండు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి వస్తుంది. ఈ మొక్క జూన్ లేదా జులై నెలలో పూతకు వస్తుంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో కోతలు కోసుకోవచ్చు.%రెండో రకం సూపర్ గోల్డ్ రకం. ఈ మొక్క కూడా గ్రాఫ్టింగ్ పద్ధతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కలను నర్సరీలో ఆరు నెలలు పెంచి రైతులకి ఇస్తారు. మొక్క నాటిన తర్వాత రెండు సంవత్సరాలు రెగ్యులర్గా ట్యూనింగ్ చేయాలి. ఈ మొక్కలని ఏపుగా పెరిగేలా పెంచాలి. ఎక్కువ కొమ్మలు వస్తాయి ఈ రకం మొక్కలో. రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాక ఈ చెట్ల నుంచి దిగుబడి రావడం మొదలు అవుతుంది.

రైతుల ప్రాణాలకి ముప్పుగా మారిన టమాట ధర.!%మూడో సంవత్సరం నుంచి ఈ మొక్కలకి నీటిని ఇవ్వకూడదు. ఎండాకాలంలో ఈ మొక్కలు పూర్తిగా రెస్టింగ్ మోడ్లోకి వెళ్తాయి. ఈ కాలంలో ఎక్కువగా ఆకులు రాలిపోతాయి. మే నెలలో ఆకులని కత్తరించాలి. జూన్ నెలలో వర్షాలు రావడంతో ఆకులు చిగురించి మళ్ళీ పూత రావడం మొదలు అవుతుంది. ఈ రకం చెట్లులో స్వీయ పరాగసంపర్కం జరుగుతాయి.

సూపర్ గోల్డ్ రకంలో నవంబర్ నెలలో కోతలు మొదలు అవుతాయి. జనవరి నెల ఆకరిలో కోతలు పూర్తి అవుతాయి. ఈ రెండు రకాలకు కేవలం పూత వచ్చే సమయంలో మాత్రమే నీటిని ఇవ్వాలి. ఆ తర్వాత ఈ పంటకి ఎలాంటి నిర్వహణ పనులు ఉండవు. ఈ చెట్లకి పిండి నల్లి బెడద ఎపుడైనా ఉంటే ఒక లీటర్ నీటిలో 5 గ్రాముల సున్నం కలిపి చెట్లకి పిచికారీ చేయాలి. ఇలా చేస్తే పిండి నల్లి పూర్తిగా తొలగిపోతుంది.

సీతాఫలం పండ్లని పొలం దగ్గరే కొనుకుంటే రైతులు కిలో 50 రూపాయలకి అమ్ముతున్నారు. వ్యాపారులు పొలం దగ్గర కొనుగోలు చేసి మార్కెట్లో ఎక్కువ ధరకి అమ్ముతున్నారు. మార్కెట్లో కిలో 100-150 రూపాయలకి అమ్ముతున్నారు. ఈ చెట్లకి కేవలం నాలుగు నెలలు నీళ్ళ, ఎరువులు ఇస్తే చాలు, ఆ తర్వాత ఈ చెట్లకి నీళ్లు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఒక ఎకరంలో ఈ పండ్లను సాగు చేస్తే ఒక సీజన్లో 2-3 లక్షల లాభాలు వస్తాయి.

## మొక్కలో హార్మోన్ల ఉత్పత్తి వల్ల కలిగే లాభాలు ఏంటి.?



మనుషులు, జంతువులలో మాదిరిగానే మొక్కలలో హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మొక్కలలో కొన్ని భాగాల్లో సూక్ష్మ పరిమాణంలో తయారై ఇతర భాగాలకు ప్రయాణం చేసి మొక్క పెరుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. విత్తనం మొలకెత్తటం దగ్గర నుండి చెట్టు పుష్పించి, పిందె, కాయ అభివృద్ధి వరకు ఈ హార్మోన్ల ప్రభావం ఉంటుంది. విత్తనం తయారీ వరకు హార్మోన్లలు ఎక్కువ ప్రభావంగా ఉపయోగపడ్తాయి.

మొక్కలలో తయారయ్యే సహజ హార్మోన్లు 5 రకాలు:

1. ఆక్సిన్లు
2. జిబ్బరిన్లు
3. సైటోకైనిన్లు
4. పెరుగుదల నియంత్రించేవి
5. ఇథలీన్

1. ఆక్సిన్లు : ఇవి ముఖ్యంగా కొత్తగా విభజన చెందిన కణాల పరిమాణం పెరగడానికి ఉపయోగపడ్తాయి. మొక్కలలో సహజంగా తయారయ్యేది ఇండోల్ ఎసిటిక్ ఆమ్లం. విత్తనాలు మొలకెత్తడంలోను, చెట్టు పెరుగుదలకు, పూలు, కాయలు రాలిపోకుండా, వేర్లు పెరగడానికి తోడ్పడుతాయి.

-2023: పీజేటీఎస్ఏయూ లో ఘనంగా ముగిసిన అగ్రి యూత్ సమ్మిట్ -2023

ఆక్సిన్ల 3 రకాలు:

నాఫ్తలీన్ గ్రూపు : నాఫ్తలీన్ ఎసిటిక్ ఆమ్లం, బీటానేఫ్తాక్సీ ఎసిటిక్ ఆమ్లం, మిథైల్ ఎస్టర్ ఆఫ్ ఎన్.ఎ.ఎ.

ఫినాక్సీ గ్రూపు : 2,4 డైక్లోరో ఫినాక్సీ ఎసిటిక్ ఆమ్లం, 2,4,5 %--% ట్రైక్లోరో ఫినాక్సీ.

2. జిబ్బరిలెన్లు : మొక్క కణాలు బాగా పొడవుగా పెరగడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మొక్కలలో దాదాపు 50 రకాల జిబ్బరిన్లు తయారు అవుతాయి. ఇందులో ముఖ్యమైనది జి.ఎ-3 ఉంటుంది. మొక్కలు పొడవుగా ఎదగటానికి, విత్తనం మొలకెత్తటానికి, గింజలు లేకుండా కాయల అభివృద్ధి వీటిని వాడుతారు.

3. సైటోకైనిన్లు: ఇవి కణ విభజనకు అవసరం అవుతుంది. జియాటిన్ అనబడే సహజమైన సైటోకైనిన్ మొదటిసారిగా మొక్కజొన్న గింజలలో కనుగొన్నారు.

4. పెరుగుదల నియంత్రించే హార్మోన్లు : ఇవి ఆక్సిన్లకు వ్యతిరేకంగా పని చేస్తాయి. మొక్క పెరుగుదలను తగ్గించి త్వరగా పూత రావటానికి వాడుతారు. మొక్కల్లో సహజంగా తయారయ్యే ఇఓటరు అబ్సిసిక్ , మాలిక్ హైడ్రజైడ్ , ట్రై-అయిదో బెంజాయిక్ ఆమ్లం. ఆలుగడ్డ, ఉల్లిపాయలు నిలువలో మొలకెత్తకుండా చేయడానికి, గింజలు మొలకెత్తకుండాను, మొక్కల ఎత్తును తగ్గించి, గుబురుగా పెరగడానికి, త్వరగా పూత రావటానికి వాడుతారు.

5. ఇథలీన్: ఇది గాలి రూపంలో పని చేస్తుంది. కాయలు త్వరగా పండటానికి, మంచి రంగు రావడానికి తోడ్పడుతుంది. మామిడి, అనాస మొక్కలలో పూత రావటానికి తోడ్పడుతుంది.


## లిల్లీ పంటను ఇలాంటి నేలలో వేస్తేనే దిగుబడులు వస్తాయి..

లిల్లీ మురిపిస్తుంది. సువాసన లాభాలతో రైతుల మనస్సును మైమరిపిస్తోంది. పెద్దగా చీడపీడల బెడద లేకపోవడంతో సంప్రదాయ పంటలను వదిలిపెట్టి ఉద్యాన పంటలను ఎంచుకుంటున్నారు యువరైతులు. ముఖ్యంగా చీడపీడల లేని లిల్లీ సాగును ఎంచుకుంటున్నారు. దీంతో కొంతమంది రైతులు లిల్లీ పంటతో మంచి దిగుబడులను సాధిస్తు మార్కెట్లో లాభాలను అర్జిస్తున్నారు. అసలు లిల్లీ పంటకు ఎలాంటి నేలలు అవసరం, దానికి ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలనే వివరాలు మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాం

**రోజు వారి ఆదాయాన్ని పొందవచ్చు**


లిల్లీ పంటను ఒకసారి నాటితే.. మూడేళ్ల వరకు పూల ద్వారా రోజు వారి ఆదాయాన్ని పోందవచ్చు.. ఈపంటకు ఇతర ఉద్యాన పంటల లాగా నర్సీరిలపై ఆధారపడే అవసరం లేదు.. ఎందుకంటే ఈపంట సాగుకు అవసరమైన దుంపలను తోటి రైతుల నుంచి సేకరించుకునే సౌలభ్యం ఉంది. మూడేళ్ల వయసున్న తోటల నుంచి సేకరించిన దుంపలను నాటేందుకు వినియోగించాలి. ఈపంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు అయితే తేలికపాటి ఇసుక నేలలు, ఒండ్రు నేలల, ఎర్ర గరప నేలలు, వీటి సాగుకు చక్కటి అనుకూలంగా ఉంటాయి. పంట వేసిన పొలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగు నీటి వసతి కల్పించాలి. లేకుంటే అనేక రకాల వ్యాధులు వ్యాపించి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.

సంవత్సరం పొడవునా ఆదాయాన్ని అందించే లిల్లీ పూల సాగు రైతులకు మంచి లాభాల బాట పట్టిస్తోంది. . పరిమళాలు వెదజల్లే లిల్లీ



పూలను అలంకరణలోను, బొకేలు, సుగంధ తైలాలు ఉత్పత్తిలోనూ అధికంగా వినియోగిస్తారు.

దాంతో లిల్లీ పూలు వాణిజ్యపరంగా ప్రపంచ మార్కెట్లో సైతం అన్ని కాలాల్లో నిలకడైన ధర లభిస్తుండడం వల్ల చాలా మంది రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. లిల్లీ పూలు సమశీతోష్ణ స్థితి కలిగిన వాతావరణ పరిస్థితుల్లో పెరిగి అధిక దిగుబడులను ఇస్తాయి. ఎకరానికి 60వేల నుంచి 70వేల దిగుబడి వస్తుంది. లిల్లీ పూలను తామర పురుగులు, పేనుబంక, మొగ్గ తొలుచు పురుగు, నెమటోడులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది.. కాబట్టి ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



గతంలో కంటే ఇప్పుడు పెట్టుబడులు బాగా పెరిగిపోయాయి. మారుతున్న పరిస్థితులు కాలానుగునంగా హెచ్చుతగ్గులు అవుతున్నాయి. కనీస మద్దతు ధర లేక రైతులు విలవిల లాడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నాకు. ఇక కౌలురైతులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇలాంటి పరిస్థితులో లిల్లీ పూలసాగు రైతులకు మరింత చేరువగా ఉంటుది. ఒక్కసారి నాటితే మూడు సంవత్సరాల పాటు దిగుబడులు పోందవచ్చు. పెట్టిన పెట్టుబడులు కంటే ఎక్కువ లాభాలను అర్జించవచ్చు.. పూలకు మార్కెటు అన్ని వేళ్లలా ఉంటుది. మరీ ఇంకెందుకు అలస్యం మరీ స్టాట్ చేద్దామా..

## కొబ్బరిలో అంతర పంటగా కర్పూర రకం అరటి - రూ.18 లక్షల ఆదాయం






ఓ స్ఫూర్తి మనిషిని ఋషిని చేస్తుంది. ఓ ప్రోత్సహం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది. ఓ ప్రేరణ ఎందరికో మార్గదర్శకం ఆవుతుంది%ో%కంప్యూటర్ వదిలి నాగలి పట్టాడు.. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపిస్తున్నాడు నెల్లూరుకు చెందిన రైతు ప్రసాద్. ఉన్నతమైన చదువు, అమోరికాలో మంచి ఉద్యోగం. లక్షలలో జీతం అయినా ఎదో ఆసంతృప్తి, ఎదో సాధించాలని తపన. వ్యవసాయంపై ఇష్టంతో సొంత ఊరుకు చేరుకున్నాడు. ఆ యువరైతు గురించి మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాంపలువురికి ఆదర్శప్రాయం: నెల్లూరు జిల్లా, కె కోట మండలం, సాగిపాడు మండలంలో అతనికి 25 ఎకరాల మెట్ట భూమి ఉంది. ఎలాగైనా ప్రకృతి వ్యవసాయం చేసి పలువురికి ఆదర్శప్రాయం అవ్వాలని అనుకున్నాడు. అంతే ఉద్యోగం మానేసి కొన్ని రోజులు పాలేకర్ వద్ద శిక్షణ పొందాడు. ప్రకృతి వ్యవసాయం చేయడం నేర్చుకున్నారు. ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పొలంలో దిగిపోయాడు.

ఇప్పుడు ఆఇంజనీర్ చేసిన అద్భుతాలను చూసేందుకు చాలా ప్రాంతాల నుంచి రోజుకు వంద మంది దాకా రైతులు వస్తున్నారు.

అంతర పంటగా కర్పూరం రకం అరటి: ప్రసాద్ వ్యవసాయంతో పాటు వాటి అనుబంధ వ్యాపకాలపై కూడా ఆసక్తి ఏర్పడింది. ముందుగా తనకున్న పొలంలో కొబ్బరి, అందులో అంతర పంటగా కర్పూరం రకం అరటి మొక్కలను నాటాడు. వీటికి తోడు కోకో, పశు గ్రాసం సాగును కూడా ప్రారంభించాడు. యంత్రాలకు బదులు చిన్నపాటి టిల్లర్ ను రంగంలోకి దింపాడు. కూలీల సమస్యలను కూడా తగ్గించుకున్నాడు. ఇలా రసాయనాలు తగ్గించుకుంటూ పొలం మొత్తం గో ఆధారిత వ్యవసాయం మొదలు పెట్టాడు. రసాయన ఎరువులను బదులుగా మొక్కల వద్ద ఆవు పేడతో నింపడం ప్రారంభించాడు. మొక్కళ్ల మొదళ్ల వద్ద 9 అంగుళాల లోతు గుంతలు తీసి వర్షపు నీరు ఇంకేలా చేశారు.. కొబ్బరి ఆకులను కూడా సేంద్రీయ ఎరువుగా తయారు చేసుకుని వాడటం ప్రారంభించాడు. పొలంలో నాటిన మొక్కలు మొత్తానికి మల్చింగ్ చేయడంతో నీటి వాడకం కూడా గణనీయంగా తగ్గింది. రూ.18 లక్షల ఆదాయం: ప్రసాద్ వ్యవసాయం ప్రారంభించినప్పుడు అతని పొలంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. నేల పరిస్థితులను గమనించి తక్కువ నీటితో ఎక్కువ ఫలసాయం వచ్చేలా పాలేకర్ విధానాలు అమలు చేశారు. జీరోబడ్జెట్ సాగు ప్రారంభించారు. ఆవుపేడ, ఆవు మూత్రంతో తయారు చేసిన జీవామృతంతో రసాయనక ఎరువుల ఖర్చు తగ్గించుకున్నాడు. మల్చింగ్ విధానాలు అమలు చేసాడు. బహుళ పంటలు పండించడం ద్వారా రూ.18 లక్షల ఆదాయం సంపాదిస్తున్నాడు. విజయవాడలో సేంద్రీయ ఉత్పత్తులను విక్రయించడానికి రిటైల్ అవుట్లెట్ తెరవడం ద్వారా కూడా మంచి ఆదాయం వస్తోందని ప్రసాద్ సగర్వంగా చెబుతున్నారు. సాగు ఖర్చులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి రోజుల్లో వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారు. మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించగలడు అని నిరూపించాడు ఇంజనీర్, రైతురాజు అని నిరూపించాడు ఆ యువరైతు, వ్యవసాయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన ఈరైతు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతూ, ప్రకృతితో మమేకం కావచ్చు అంటున్నాడు ప్రసాద్. అందుకే యువత వ్యవసాయంలోకి రావాలని పిలుపు నిస్తున్నారు.

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తీరికగా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

### ఎందుకు వస్తుంది?

ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

### అస్థిరతే కారణమా?

కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

### ఎలా వ్యాపిస్తుంది?

వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

ఎలా నిర్ధారిస్తారు?

వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తింవచ్చు. ఇందుకోసం సాధారణ పెథొలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.

### చికిత్స ఏంటి?

నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.



### లక్షణాలు

- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.

### ఈ నొప్పితో వేరే సమస్యలు

-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.

-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడే డిస్క్ అంటారు.


-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్ల వలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.

-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.



# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:

అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.


-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.

-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.

-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.

-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



# మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..


దేవస్థానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్భగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. %హాఅస్త్రతీఖ ౹ాతీఖసవంస్త్ర%: మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..కర్నూలు, అక్టోబర్06బీ శైవ క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన మహానంది ఆలయ కోనేరు పై ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయి ఏ సీజన్ అయినా సరే ఒకే లెవెల్లో కొన్ని వందల దశాబ్దాల నుంచి నీటి ప్రవాహంలో ఏమాత్రం తేడా లేదు నీరు కూడా స్వచ్ఛంగా ఉండటం, కొన్ని వందల ఎకరాలకు నీరు లభిస్తుండటం, నీటి దారులు ఎక్కడి నుంచి వస్తున్నాయో కూడా తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది అందుకే మహానంది కోనేరులో స్నానం ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు

శ్రీ మహానంది క్షేత్రంలో ఎండాకాలం అయిన వాన కాలం అయిన ఏ కాలం అయిన నీటి ప్రవాహం ఒకే విధంగా ఉబ్ వుండటం ఇక్కడ విశేషం.అందుకే ఈ ఆలయానికి తీర్థ క్షేత్రం అని పేరు కలదు. ఈ క్షేత్రంలోని నీరు ఐదుదారలుగా నితగయ ప్రవహిస్తూ ఉంటుందని స్కందపురాణంలో చెప్పినట్లు ప్రదాన అర్చకులు చెబుతున్నారు.క్షేత్రంలోని కోనేరులో స్నానం చేస్తే అహ్లాదంతో పాటు అనారోగ్యాలు కూడా తొలిగి పోతాయని ప్రచారం కూడా స్దానికంగా పెద్ద ప్రచారం జరుగుతుంది.

దేవస్దానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్భగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. ఈ నీరు ఎక్కడి నుంచి వస్తుంది ,ఎలా వస్తుంది అనే విషయం ఇప్పటికీ రహస్యంగా ఇక్కడి ప్రాంత ప్రజలు చెప్పుకుంటుంటారు.ఎక్కడి నుంచి ఈ ప్రవాహం మొదలౌతుంది అని తెలుసుకోడాని అనేక మంది అనేక ప్రయత్నాలు చేశారు కాని ఎలాంటి ఆధారాలు ఇప్పటి వరకి లభించలేదు.ఇరవై రెండు సంవత్సరాల క్రితం ప్రముఖ ఛానల్ అయిన నేషనల్ జియోగ్రాఫి ఛానల్ వారు నీటి రహస్యం ఛేధించడానికి ప్రయత్నించి విఫలం అయ్యారని తెలుస్తుంది.


కోనేరులలో ఉండే నీరు ఎంతో స్వచ్ఛంగా ఉండటంతో పాటు నీటిలో ఔషదగుణాలు కూడా ఉన్నాయనేది చరిత్రకారులు చెబుతున్న మాట.నీటిలో నుంచి చూస్తే క్రింద ఉన్న ఇసుక రాళ్ళు స్పష్టంగా కనిపిస్తూండటం ఇక్కడ గమనించ వచ్చు.ఈ నీళ్ళలో భక్తుల అభరణాలు మిస్ అయిన సందర్భాలలో ఆలయ సిబ్బంది కొద్ది నిమిషాల్లో నీటిలో గుర్తించి బాదితులకు ఇచ్చే వారు.

నల్లమల అటవి ప్రకృతి అందాల మధ్య ఎంతో అహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ దేవాలయం సందర్శించడానికి అనేక మంది భక్తులు నిత్యం వస్తూ ఉంటారు.మహానంది క్షేత్రంకు ఎపి తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు నుంచి భక్తులు అనేక మంది నిత్యం వస్తూ ఉంటారు.క్షేత్రంకు రావటానికి నంద్యాల,కర్నూలు నుంచి బస్సు సౌకర్యం ఉండటంతో క్షేత్రంకు భక్తుల రద్దీ పెరుగుతుంది.



# ఇంట్లో ఈ వస్తువులు ఉన్నాయా.? వెంటనే తీసి బయట పడేయండి..








ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో

ఇంట్లో ఉండే వారు మానసిక, శారీరక ఆరోగ్యంపై వాస్తు ప్రభావం చూపుతుందని నమ్మేవారు మనలో చాలా మంది ఉంటార. వాస్తు శాస్త్రంలో ఇలాంటి ఎన్నో విషయాలను ప్రస్తావించారు. అయితే వాస్తు అనేది కేవలం ఇంటి నిర్మాణంలోనే కాకుండా ఇంట్లో ఉండే వస్తువుల విషయంలోనూ ఉంటుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు.ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాంమనలో చాలా మంది ఇంట్లో విరిగిన దేవుని విగ్రహాలను అలాగే ఉంచుతాం. పూజా గది వరకు అయితే తొలగిస్తుండొచ్చు కానీ. హాల్‌లో గోడకు వేసే దేవుడి సీనరీలకు గురించి పెద్దగా పట్టించుకోరు. అవి ఎలాగైనా పట్టించుకోము. అయితే దేవతా రూపాలున్నా ఓ విగ్రహం కానీ, ఫొటోలు చిరిగినా.. విరిగినా వెంటనే తొలగించాలని చెబుతున్నారు. ఇలాంటి వాటిని ఇంట్లో పెట్టుకుంటే ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని చెబుతున్నారు.పాత న్యూస్ పేపర్లు ఇంట్లో ఉండడం సర్వ సాధారణమైన విషయం. అయితే లెక్కకు మించి పేపర్ కుప్పను ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఎప్పటి పత్రికలను అప్పుడు అమ్మేయాలని చెబుతున్నారు. దుమ్ముధూళితో పేరుకుపోయిన న్యూస్ పేపర్స్ ఇంట్లో నెగిటివ్ ఎనర్జీకి కారణమవుతుందని చెబుతున్నారు.చూడ్డానికి వెరైటీగా ఉంటుందని కొందరు ఇంట్లో బ్రహమ్మజెముడు లాంటి ముళ్ల మొక్కను పెంచుకుంటుంటారు. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని, ఇలాంటి మొక్కలు ఇంట్లో ఉంటే వెంటనే తొలగించాలని వాస్తు పండితులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఇంటి లోపల ఇలాంటి మొక్కలు పెంచితే.. జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోక తప్పదని చెబుతున్నారు. ఇక వాస్తు శాస్త్ర ప్రకారం ఇంట్లో విరిగిన తాళాన్ని ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇలా పనిచేయని, విరిపోయిన తాళం ఇంట్లో ఉంటే.. జీవితంలో సమస్యలు, అడ్డంకులు ఏర్పడుతాయని, కెరీర్‌కు ఆటంకం ఏర్పడుతుందని చెబుతున్నారు.

ఇక ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో పనిచేయని గడియారం ఉంచకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆగిపోయిన వాచ్ నిశ్చలతకు చిహ్నంగా పరిగణిస్తారు. కాబట్టి ఇంట్లో ఉన్న ప్రతీ గడియారం కచ్చితంగా నడిచేలా చూసుకోవాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

నోట్: పైన తెలిపిన విషయాలు వాస్తు శాస్త్రాలు, కొందరు వాస్తు నిపుణులు చెప్పిన అభిప్రాయాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలకు సంబంధించి టీవీ9 ఎలాంటి బాధ్యత తీసుకోదని రీడర్స్ గమనించాలి.

# తెలంగాణ దేవుళ్లకు ఐటీ షాక్.. కొమురవెల్లి మల్లన్న సహా పలు ప్రముఖ దేవాలయాలకు నోటీసులు







తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.తెలంగాణ దేవుళ్లకు ఐటీ అధికారులు షాక్ ఇచ్చారు. అదేంటి దేవుళ్లకు ఐటి షాక్ ఏంటని పరేషాన్ అవుతున్నారా.. నిజమే తెలంగాణలో ప్రముఖ దేవులందరికి ఐటి శాఖ నోటీసులు ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో దేవుళ్ళకే ఐటీ నోటీసులు అన్న చర్చ ప్రారంభమైంది. ఆదాయపు పన్ను కట్టాలంటూ ఆలయాలకు ఐటీ నోటీసులు ఇవ్వటంతో సంచలనం గా మారింది. ప్రముఖ దేవస్థానం కొమురవెల్లి మల్లన్నకు రూ.11 కోట్లు కట్టాలంటు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. కొమురెల్లి మల్లన్న దేవాలయానికి కాదు తెలంగాణలో దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ రాజన్న టెంపుల్ తో పాటు చదువుల నిలయమైన బాసర సరస్వతి ఆలయానికి సైతం నోటీసులు పంపింది ఆదాయపన్ను శాఖ.

### దేవాలయా లే టార్గెట్

తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వేములవాడ రాజన్న, బాసరలోని సరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఇంకా పలు దేవాలయాలకు కూడా నోటీసులు అందాయి.మరోవైపు ఆలయాలకు ఐటీ నోటీసులు అందడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యక్తుల విషయంలో వ్యవహరించినట్టు ఆలయాలపై కఠిన వైఖరిని అవలంభించడం సమంజసం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# కుజ దోష నివారణకు మంగళవారం ఉపవాస దీక్ష, పూజ విధానం ఏమిటంటే?



ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.మంగళవారం హనుమంతుడికి అంకితం చేయబడింది. ఈ రోజున ఉపవాసం, పూజలు చేయడం ద్వారావ్ బజరంగబలి ఆశీర్వాదం పొందవచ్చు అని భక్తుల నమ్మకం. ప్రతిరోజూ హనుమంతుడిని పూజించినప్పటికీ, మంగళవారం రోజున చేసే హనుమంతుని ఆరాధనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. శనిదోషం ఉన్నవారు మంగళవారం ఉపవాసం ఉంటే శనిదోషం తొలగిపోతుందని విశ్వాసం.

### మంగళవారం ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాలు

ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. హనుమంతుడిని సంకట మోచనుడు అని పిలుస్తారు. అందుకే మంగళవారం హనుమంతుడిని పూజించి ఉపవాసాన్ని పాటించడం ద్వారా అన్ని రకాల కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం.

### ఉపవాస దీక్ష ఎలా చేపట్టాలంటే

ఏ నెలలోనైనా శుక్ల పక్షంలోని మొదటి మంగళవారం నుండి మంగళవారం ఉపవాస దీక్ష ప్రారంభించవచ్చు, 21 రోజుల పాటు ఉపవాసం చేయడం అత్యంత ఫలవంతం. 21 రోజుల పాటు ఉపవాసం ఉండటం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. మంగళవారం రోజున హనుమాన్ చాలీసా పఠించడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాదు మంగళవారం నాడు బజరంగ బాన్, సుందర కాండను పఠించడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.

### మంగళవారం పూజ విధానం ఏమిటి?

మంగళవారం రోజున బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించి ఉపవాస దీక్ష మొదలు పెట్టండి. ఇంటి ఈశాన్య మూలలో ఒక పీఠాన్ని ఎర్రటి వస్త్రాన్ని పరచి, హనుమంతుడి చిత్రాన్ని ఉంచాలి. హనుమంతునితో పాటు సీతారాములను పూజించడం ద్వారా ఎవరైనా ఉపవాస ఫలితాలు త్వరగా పొందుతారు. నైవేద్యంలో భాగంగా బూందీ లడ్డూలను నైవేద్యంగా సమర్పించాలి. నైవేద్యం పెట్టె ఆహారంలో తులసి ఆకులను వేయడం అత్యంత ఫలవంతం.

బజరంగ బలికి తులసి ఆకులంటే చాలా ఇష్టమని విశ్వాసం. పూజ సమయంలో సింధూరాన్ని సమర్పించండి. అంతేకాదు పూజలో బజరంగ బలికి ఎర్రటి పువ్వులు సమర్పించండి. పూజ సమయంలో హనుమాన్ చాలీసా తప్పకుండా చదవండి. పూజ చేసి, ఆరతి ఇచ్చి అనంతరం అందరికీ ప్రసాదం పంచిపెట్టండి. సాయంత్రం కూడా మరోసారి బజరంగబలిని పూజించి, ఆరతి ఇచ్చి తర్వాత సాయంత్రం స్వీట్ తో కూడిన భోజనం చేయవచ్చు.

మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

గమనిక: పైన పేర్కొన్న అంశాలను మత గ్రంథాల ఆధారంగా ప్రజల సాధారణ ఆసక్తులను దృష్టిలో ఉంచుకుని ఇవ్వడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించడం లేదు.